విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily

సంపుటి : 4 సంచిక : 1 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ బుధవారం 27 మే 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



## జూన్ 1 నుంచి 'ధరల బాదుడు'

- రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా?
- అమెరికా--ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు
- ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది
- ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర




## దేశంలోకి చొరబాట్లు.. అక్రమ వలసదారులపై ఉన్నతస్థాయి కమిటీ

- అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది.
- గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశాం
- జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారింది



హైదరాబాద్

అక్రమ వలసలు, ఇతర కారణాల వల్ల దేశంలో చోటుచేసుకుంటున్న అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమ త్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నారు. కమిటీకి రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నాహోలేకర్ అధ్యక్షత వహిస్తారని.. మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు.



## అధిక ఉష్ణోగ్రతలు.. అందుకే విద్యుత్‌లో అంతరాయం

- అనుమతులు లేని హోర్డింగ్ లతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం
- సమస్యల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1912
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## 90 కొత్త రైతుబజార్లు

- మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్.. జులైలో శంకుస్థాపన
- మత్స్యకారులకు రూ.240 కోట్లతో 200 మరపడవలు
- తూ.గో. జిల్లా దేవరపల్లి వద్ద కోకోసిటీ
- పులివెందుల ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీకి రూ.3కోట్లు
- వ్యవసాయ, అనుబంధశాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు



రాష్ట్రంలోని 90 నియోజకవర్గాల్లో కొత్తగా రైతుబజార్లను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మత్స్యకారులకు రూ.240 కోట్లతో 200 మరపడవల్ని అందించాలని నిర్ణయించింది. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, అనుబంధశాఖలపై సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మదనపల్లెలో ఏర్పాటుచేసే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు జులైలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి సమీపంలో యాదవోలు వద్ద కోకోసిటీ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని అధికారుల్ని ఆదేశించారు. పులివెందులలో సెంట్రల్ ఫుడ్‌టెస్టింగ్ ల్యాబొరేటరీకి రూ.3 కోట్లను వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని

- మిగతా6లో

## రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



- సింధు జలాలు పూర్తిగా వినియోగంలోకి!
- హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్
- బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

- కీలక ఖనిజాలు, అరుదైన లోహాల సరఫరాపై ఒప్పందం ఖరారు
- వ్యూహాత్మక ఖనిజాలు, రేర్ ఎర్త్ సప్లై చైన్ల రక్షణ కోసం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్న భారత్, అమెరికా



## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

- ఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం
- కీలక నిర్ణయం తీసుకున్న క్వాడ్ సభ్యదేశాలు
- రేర్ మినరల్స్ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం కోసం 20 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయం



## పుష్కరాల భక్తులకు కెమికల్ స్నానాలా?

### పేపర్‌మిల్లు వ్యర్థాలతో గోదావరి అల్లాడుతోంది
### రూ.500 కోట్ల ఆదాయం ఉన్నా రూ.13 కోట్ల పన్నులు కట్టలేరా?
### నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రశ్న

**గోదావరి పుష్కరాలకు వచ్చే యాత్రికులకు పన్నీరు స్నానం చేయించకపోయినా పరవాలేదు. కెమికల్ స్నానం చేయించకూడదు కదా? ఈ జలాల్లో స్నానం చేస్తే పుణ్యం వస్తుందో లేదో గాని.. జబ్బులు మాత్రం వస్తాయి. మా తెలుగుతల్లికి రాష్ట్ర గీతంలో గలగలా గోదారి అని ఆర్తితో ఆలపిస్తాం. ఇక్కడకు వచ్చి చూస్తే గోదావరి వెలవెలబోతూ కాలుష్యంతో కనిపిస్తోంది. ఈ నీటిలో మన పిల్లలకు స్నానం చేయించే సాహసం చేస్తామా?'**

ఏపీ పేపర్‌మిల్లు వ్యర్థ జలాలతో గోదావరి కాలుష్య కోరల్లో చిక్కి కొట్టుమిట్టాడుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తున్నామని ఆ సంస్థ ఉపాధ్యక్షుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో

- మిగతా6లో





## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు

- సీఎన్‌జీ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్
- మరోసారి సీఎన్‌జీ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ఫైర్
- ప్రధాని మోదీని ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు

## 'సర్'కు పార్టీలు సహకరించాలి

- ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫాం అందిస్తాం
- ఒక్కో బీఎల్ఏ రోజుకు గరిష్ఠంగా 50 ఫాంలు సమర్పించొచ్చు
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో సీఈఓ వివేక్‌యాదవ్



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమానికి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వివేక్‌యాదవ్ కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడూ ఓటరుగా నమోదయ్యేలా చూడటం, అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఒకే వ్యక్తి ఒకటికి మించి

- మిగతా6లో

# రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన కొన్ని నెలల తర్వాత, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఇప్పుడు చినాబ్ నదికి సంబంధించిన రెండు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇవి భారత్‌కు తన సొంత నీటి వనరుల వినియోగాన్ని బలోపేతం చేయడంతో పాటు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టుల్లో ఒకటి హిమాచల్‌లో ఒక కీలకమైన సొరంగ ప్రాజెక్టు. దీనిని సరిగ్గా దశాబ్దం క్రితం అదే రాష్ట్రానికి చెందిన ఒక పరిశోధకుడు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కేంద్రం ఆమోదం తెలిపిన వాటిలో ఒకటి హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్–బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్. దీని అంచనా వ్యయం రూ. 2352 కోట్లు. ఈ ప్రాజెక్ట్ కింద చినాబ్ నది నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్ నదిలోకి మళ్లిస్తారు. చినాబ్ నీరు భారత్?కు చెందినప్పటికీ, సింధు జలాల ఒప్పందం కారణంగా గతంలో పాకిస్థాన్‌కు ప్రవహించేది. అయితే ఆ ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా భారత్? ఇప్పుడు ఆ నీటి నుంచి ప్రయోజనం పొందుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఇక రెండో ప్రాజెక్ట్ జమ్మూ కశ్మీర్‌కు సంబంధించినది. ఇందులో భాగంగా సలాల్ డ్యామ్ ప్రాజెక్ట్ వద్ద పూడికతీత పనులు చేపడతారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ. 268 కోట్లు. మొత్తం రూ. 2600 కోట్లకు పైగా విలువైన ఈ రెండు ప్రాజెక్టుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. బియాస్ నది నిరంతరం ప్రవహించడంతో విద్యుత్ ఉత్పత్తి పెరిగి ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న హిమాచల్?కు లాభం జరిగే అవకాశం ఉందని తెలిపారు.



**ప్రాజెక్ట్ పూర్తి వివరాలు**

చినాబ్– బియాస్ అనుసంధాన సొరంగ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్?లోని లాహౌల్–స్పితి గిరిజన జిల్లాలో రానుంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (చీన్రూజ) చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో 8.7 కిలోమీటర్ల పొడవైన సొరంగం నిర్మాణం కూడా ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత చినాబ్ బేసిన్‌లోని అదనపు నీటిని హిమాచల్‌లోని బియాస్ నది వ్యవస్థలోకి మళ్లిస్తారు. ఈ సొరంగం రెండు బేసిన్‌ల మధ్య నదులను అనుసంధానించే ప్రాజెక్ట్?లో కీలకం. చినాబ్ ఉపనది అయిన చంద్రభాగ నది నుంచి నీటిని జల నిర్మాణాలు, సొరంగాల ద్వారా బియాస్ బేసిన్ వైపు మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా లాహౌల్ లోయలో చంద్ర నదిపై 19 మీటర్ల ఎత్తైన బ్యారేజీని నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. దీని మళ్లింపు కేంద్రం కోక్సర్ గ్రామం సమీపంలో ఉంటుంది.

**హిమాచల్‌కు చెందిన నిపుణుడి కృషి**

చినాబ్ ఉపనది చంద్రభాగ నదికి సంబంధించిన ఒక ఆలోచనను సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ శర్మ ప్రతిపాదించారు. పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందంలో మార్పుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆయన, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తన ప్రతిపాదనలతో ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంఓ), జలవనరుల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. తాజాగా ఈ రెండు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపడంతో హిమాచల్ నిపుణుడి ఆలోచనకు రూపం దాల్చింది

“చినాబ్, వితస్తా (జీలం) నదులు భారతదేశంలోనే ఉద్భవిస్తాయి. సింధు జలాల ఒప్పందం అనేది ఆచరణ సాధ్యం కానిది. ఇది భారత్? తన సొంత జలవనరులను పూర్తిగా వినియోగించుకోకుండా అడ్డుకుంది. పహల్గాం దాడి తర్వాత భారత్? ఆ ఒప్పందాన్ని నిలిపివేసి సరైన పని చేసింది. ముఖ్యంగా అంతర్జాతీయ ఒత్తిడికి లొంగలేదు.” అని ప్రవీణ్? శర్మ అన్నారు.

2016లో తాను రాసిన ఒక వివరణాత్మక వ్యాసం ద్వారా ఈ ఒప్పందంపై కేంద్రం దృష్టిని మొదటిసారిగా వెళ్లిందని శర్మ చెప్పారు. పంజాబ్, హరియాణల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న సట్లెజ్–యమునా లింక్ (ఎస్‌వైఎల్) వివాదానికి కూడా ఆయన ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు. “భాక్రా డ్యామ్‌లో తగినంత నీరు అందుబాటులో ఉంటేనే ఎస్‌వైఎల్ కాలువ సరిగ్గా పనిచేయగలదు. లాహౌల్–స్పితిలోని చంద్రభాగ నది నుంచి నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్‌లోకి మళ్లించినట్లయితే ఇది సాధ్యమవుతుంది.” అని అన్నారు. చంద్రభాగ నదీ పరివాహక ప్రాంతం 11,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని శర్మ అంచనా వేశారు. లాహౌల్‌లోని ఛత్రు వద్ద ఒక చిన్న ఆనకట్ట నిర్మించి చంద్ర నదిని మనాలి వైపు మళ్లిస్తే, 700 మీటర్ల ఎత్తులో కేవలం 8 కిలోమీటర్ల సొరంగం ద్వారానే 3,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.

**పంజాబ్–హరియాణ జల వివాదం**

పంజాబ్, హరియాణల మధ్య వివాదం రావి, బియాస్ నదుల నీటి పంపిణీ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఈ వివాదానికి అతిపెద్ద అంశం సట్లెజ్–యమునా లింక్ (ఎస్‌వైఎల్) కాలువ ప్రాజెక్ట్. 1966లో పంజాబ్ నుంచి హరియాణను వేరు చేసిన తర్వాత ఈ వివాదం ప్రారంభమైంది. ఇది నదీ జలాల పంపిణీపై విభేదాలకు దారితీసింది. 1976లో పంజాబ్, హరియాణలకు చెరో 3.5 మిలియన్ ఎకరాల అడుగుల అదనపు రావి–బియాస్ జలాలను కేంద్రం కేటాయించింది. తర్వాత 1981లో పంజాబ్, హరియాణ, రాజస్థాన్ రాష్ట్రాలు జల–పంపకం ఒప్పందాన్ని అమలు చేయడానికి ఒక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం కిందనే ఎస్‌వైఎల్ కాలువ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఈ ప్రతిపాదిత ఎస్‌వైఎల్ కాలువ 214 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ కాలువ ద్వారా పంజాబ్ నుంచి హరియాణకు రావి–బియాస్ నదుల నుంచి నీటిని సరఫరా చేయాల్సి ఉంది. దీని మొత్తం పొడవులో 122 కిలోమీటర్లు పంజాబ్‌లో, 92 కిలోమీటర్లు హరియాణలో నిర్మించాల్సి ఉంది. హరియాణ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాన్ని చాలా కాలం క్రితమే పూర్తి చేసింది. అయితే, పంజాబ్ 1982లో నిర్మాణం ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత పనులను నిలిపివేసింది. 1990లో ఈ కాలువ చీఫ్ ఇంజనీర్ హత్యకు గురవడంతో నిర్మాణం నిలిచిపోయింది. పూర్తయిన కాలువలోని కొన్ని భాగాలను ఆ తర్వాత మట్టితో పూడ్చివేశారు. “ఈ ప్రాజెక్ట్ దేశానికి, హిమాచల్ ప్రదేశ్? ప్రజలకు ప్రయోజనకరమైనది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ చర్య చాలా అవసరం. ఏదేమైనా దేశ నీటి వనరులను ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలి. ఈ ప్రాజెక్ట్ ద్వారా చినాబ్ నీటి ప్రతి చుక్కను ఉపయోగించుకోవడమే కాకుండా బియాస్ నదికి కూడా మళ్లించుకోవచ్చు. ముఖ్యంగా హిమాచల్ విద్యుత్? ఉత్పత్తి రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుంది.”

రాజ్‌కుమార్ వర్మ, జలవిద్యుత్ నిపుణుడు “నరేంద్ర మోదీ ప్రభుత్వం మొదట సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత ఇప్పుడు దేశ నదీ జలాలను ఇక్కడి ప్రజల కోసమే ఉపయోగించాలని నిర్ణయించింది. చినాబ్, జీలం నదులపై రెండు ప్రాజెక్టులకు ఆమోదం లభించడం హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూరుస్తుంది. చినాబ్ ఉపనది చంద్రభాగ నది మళ్లింపు నీటి కొరతను పరిష్కరించడంలో సహాయపడటమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తికి కొత్త అవకాశాలను కల్పిస్తుంది.” అని బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కరణ్ నందా అన్నారు.

“చినాబ్, వితస్తా నదుల జలాలు మనవే. భవిష్యత్తులోనూ మనవిగానే ఉంటాయి. ఈ వనరులను ఇకపై మన పౌరుల కోసమే వినియోగిస్తాం. సింధు జలాల ఒప్పందాన్ని దేశానికి ప్రయోజనకరమైనదిగా పరిగణించలేము. ఈ ప్రాజెక్టు ద్వారా సరిహద్దు బయట నుంచి వచ్చే ఉగ్రవాదానికి భారతదేశం తగిన రీతిలో గట్టి సమాధానం ఇస్తుంది.” రచయిత–సంపాదకుడు నవనీత్ శర్మ అన్నారు.

# కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

కేంద్రీకృత ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా క్వాడ్ దేశాలు (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించేందుకు ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ఆవిష్కరించాయి. ఈ మేరకు భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సంయుక్తంగా 'క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను విడుదల చేశాయి.



**ఫ్రేమ్‌వర్క్‌లో కీలక అంశాలు**

ఈ ఫ్రేమ్‌వర్క్ అధునాతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధన వ్యవస్థలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలీ కమ్యూనికేషన్లు, రక్షణ రంగ తయారీకి అవసరమైన కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి, పునరుద్ధరణలో సహకారానికి ఒక విస్తృతమైన మార్గసూచిగా మారనుంది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఇంధన సమస్యలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు దిల్లీలో సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది.

**దిల్లీలో క్వాడ్ సమావేశం**

కాగా, దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం మంగళవారం జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాకు చెందిన విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రపంచ ఇంధన పరివర్తన, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాల లభ్యతకు సంబంధించి సరఫరా గొలుసులోని బలహీనతలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో 'క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను నాలుగు దేశాలు విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద క్వాడ్ భాగస్వాములు ఆర్థిక విధాన సాధనాలు, వ్యూహాత్మక పెట్టుబడులు ద్వారా సురక్షితమైన, వైవిధ్యమైన, న్యాయమైన ఖనిజ మార్కెట్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుగల ఆర్థిక యంత్రాంగాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించాలనే ప్రతిపాదన ఈ చొరవలో ఒక ప్రధానాంశంగా ఉంది. రుణ సాయం, హామీలు, బీమా, ఈక్విటీ భాగస్వామ్యం, వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాణిజ్య ఆఫ్టేక్ ఏర్పాట్లు ఉండవచ్చని ఫ్రేమ్‌వర్క్ తెలియజేస్తోంది.

క్వాడ్ దేశాలు 'క్వాడ్ నెక్సస్' ఉన్న ప్రాజెక్టులను గుర్తించి, వాటికి మద్దతు ఇవ్వాలని కూడా యోచిస్తున్నాయి. ఈ చొరవ ప్రపంచ కీలక ఖనిజ సరఫరా గొలుసులలో అధిక కేంద్రీకరణను తగ్గించడంతో పాటు, ఇండో–పసిఫిక్ ప్రాంతమంతటా పారిశ్రామిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫ్రేమ్‌వర్క్ నియంత్రణా సమన్వయం, జాతీయ భద్రతా రక్షణ చర్యలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఫేమ్‌వర్క్‌లో అనుమతులు, లైసెన్సింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, వనరుల అంచనాలో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి విషయాలలో తాము సహకరించుకుంటామని క్వాడ్ సభ్యదేశాలు తెలిపాయి.

# జూన్ 1 నుంచి 'ధరల బాదుడు' మొదలా?

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది కేవలం వాహనదారులకు షాక్ మాత్రమే కాదు.. రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా? అనే చర్చ మొదలైంది. అమెరికా––ఇరాన్ యుద్ధం, హార్ముజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు. అయితే ఈ పెంపు ప్రభావం ప్రతి ఇంటి బడ్జెట్‌ను కుదిపేసే పరిస్థితి రావొచ్చని నిపుణులు అంటున్నారు. ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది. ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర. కూరగాయల నుంచి పాలు వరకు.. ఆన్‌లైన్ డెలివరీ నుంచి విమాన టికెట్ల వరకు.. అన్నీ డీజిల్, పెట్రోల్‌పైనే ఆధారపడతాయి. దాంతో ఇంధన ధరలు పెరిగిన ప్రతిసారీ ఆ ప్రభావం సామాన్యుడి జేబుపైనే పడుతుంది. ముందుగా ప్రజా రవాణాలో బస్సులు, ఆటోలు, క్యాబ్‌లు, ట్యాక్సీల ఛార్జీలు పెరగొచ్చని తెలుస్తోంది. సరుకు రవాణా ఖర్చులు పెరిగితే మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, పాల ధరలు మరింత పెరగొచ్చు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు పెరిగాయి. త్వరలోనే గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ రేట్లు కూడా పెరగొచ్చని అంచనా. ఇక ఫుడ్ డెలివరీ యాప్‌లు, ఈ–కామర్స్ కంపెనీలు కూడా డెలివరీ ఛార్జీలను పెంచవచ్చు. ప్రస్తుతం డిస్కౌంట్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్న కంపెనీలు.. పెరిగిన లాజిస్టిక్స్ ఖర్చుల కారణంగా ఆ ఆఫర్లను తగ్గించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉంది. ట్రాక్టర్లు, మోటార్లు, నీటి పంపులు వంటి వ్యవసాయ పరికరాల కోసం రైతులు డీజిల్‌పైనే ఆధారపడతారు. డీజిల్ ధరలు పెరగడం వల్ల సాగు ఖర్చులు పెరిగి.. చివరకు ఆ భారం ఆహార ధరల రూపంలో ప్రజలపైనే పడుతుంది. ఇప్పటివరకు ఇన్‌ఫ్లేషన్‌ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తూ వచ్చింది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడం, అమెరికా––ఇరాన్ ఉద్రిక్తతలు చల్లారే సూచనలు లేకపోవడం, హార్ముజ్‌లో అనిశ్చితితో రాబోయే రోజుల్లో మరిన్ని ధరల పెంపు తప్పదన్న చర్చ వినిపిస్తోంది.

## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు



దేశ రాజధాని దిల్లీలో సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సంపన్న స్నేహితులకు ప్రజలను నుంచి దోచిపెడుతున్నారని ఆరోపణలు గుప్పించింది. గత 12 రోజుల్లోనే నాలుగు సార్లు సీఎన్‌జీ ధరలు పెంచారని పేర్కొంటూ ప్రధాని మోదీ 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్' అంటూ వ్యాగ్యాస్త్రాలు సంధించింది. దిల్లీలో సీఎన్‌జీ ధరలను మంగళవారం కిలోకు రూ.2 కేంద్ర ప్రభుతం పెంచింది. తాజా పెంపుతో దేశ రాజధానిలో సీఎన్‌జీ ధర రూ.83.09కి చేరింది. గత 15 రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం నాలుగోసారి ధరలను పెంచింది. మే 15, 26 తేదీల్లో రూ.2 చొప్పున, మే 18, 23 తేదీల్లో రూ.1 చొప్పున ధరలు పెరిగినట్లు కాంగ్రెస్ విమర్శించింది. సీఎన్?జీ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సోషల్? మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించింది. “ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ ప్రజలపై కొరడా ఝులిపించారు. సీఎన్‌జీని మళ్లీ రూ.2 పెంచారు. కేవలం 12 రోజుల్లోనే రూ.6 పెరిగింది” అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెట్టింది. సామాన్య ప్రయాణికులపై ప్రభావం దిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలో అత్యధిక సంఖ్యలో క్యాబ్‌లు, ఆటోలు, టాక్సీలు, పబ్లిక్ రవాణా వాహనాలు సీఎన్‌జీపైనే నడుస్తుంటాయి. వరుసగా ధరలు పెరుగుతుండటం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ ప్రభావం సామాన్య ప్రయాణీకులపై పడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధనంగా భావించే సీఎన్‌జీ ధరలు కూడా ఇలా రికార్డు స్థాయికి చేరుతుండటం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఈ ఇబ్బంది కేవలం దిల్లీ వాహనదారులకు మాత్రమే. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంధన కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వరుసగా పెరుగుతుండటంతో రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు మరింత అధికమయ్యే పరిస్థితి నెలకొంది.

**విమర్శలను ఖండించిన కేంద్రం**

సీఎన్?జీ ధరల పెంపుపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడంతో వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 27న పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల కేంద్రానికి సుమారు రూ.14 వేల కోట్ల పన్ను ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు.

**గత 12 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం : మనీశ్ తివారీ**

కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుపడుతూ, బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? ఇటీవల ప్రస్తావించిన ఇంధనం, ఎరువులు, ఫారిన్ ఎక్స్ఛేంజ్ సంక్షోభాలపై స్పందించిన తివారీ గత 12 ఏళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసమే దీనికి కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన విమర్శలు చేశారు. దేశంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటం పెరిగిందని తివారీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ అవసరాల్లో 88 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. దిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.102.12కి చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఎరువుల దిగుమతుల ఖర్చు 2025–26 ఆర్థిక సంవత్సరానికి 18 బిలియన్ డాలర్లకు చేరిందని, 2013–14లో ఇది కేవలం 6.58 బిలియన్ డాలర్లే అని పేర్కొన్నారు. విదేశీ మారకపు విలువ విషయంలో కూడా రూపాయి బలహీనపడిందని, 2014 మే 16న ఒక డాలర్ విలువ రూ.58.50 ఉండగా ప్రస్తుతం అది రూ.95.32కు చేరిందని వివరించారు.

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్, ప్రాసెసింగ్, వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్–అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, “వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్?), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్?) మైనింగ్?, ప్రాసెసింగ్?, వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్–అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్?వర్క్?పై సంతకాలు చేస్తున్నాము” అని ప్రకటించారు. క్వాడ్ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చించామని ఆయన గుర్తు చేశారు. ఈ అరుదైన వనరులను సురక్షితం చేసుకోవడం అనేది అత్యంత కీలకమైన విషయమని అన్నారు. ఇది ద్వైపాక్షికంగా అయినా, క్వాడ్ వేదిక ద్వారా అయినా లేదా ఒకే రకమైన ఆలోచనలు గల దేశాల విస్తృత కూటమి ద్వారా అయినా సరే, వీటిని సురక్షితం చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం మైనింగ్?, ప్రాసెసింగ్?లకే పరిమితం కాకుండా, రీసైక్లింగ్?కు కూడా విస్తరిస్తామని జైశంకర్ వెల్లడించారు. వీటిపై ఇరుదేశాలు పెట్టుబడులను కూడా పెంచుతాయని స్పష్టం చేశారు. “ఈ ఒప్పందం ఒక స్థిరమైన, వైవిధ్యభరితమైన సప్లై చైన్?లను బలోపేతం చేస్తుంది. అంతేకాదు ఫైనాన్సింగ్? (ఆర్థిక సాయం), వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాల విషయంలో పరస్పరం సహకరించుకోవడానికి మాకు సహాయపడుతుంది” అని జైశంకర్ పేర్కొన్నారు. దిల్లీ–వాషింగ్టన్ మధ్య క్రమంగా బలపడుతున్న భాగస్వామ్యానికి ఈ ఒప్పందమే ఒక నిదర్శనమని జైశంకర్ అన్నారు. “ప్రస్తుత ప్రపంచంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంగా మన మధ్య సహకారం ఎంత బలంగా ఉందో చాటిచెప్పడానికి ఇదొక స్పష్టమైన సంకేతం” అని పేర్కొన్నారు.

**ఇరుదేశాలకు లాభమే!**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, యూఎస్?కు భారతదేశం ఎంతో కీలకమైన భాగస్వామి అని అన్నారు. ఈ ఒప్పందం ఇరుదేశాల బంధానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. “గడచిన కొద్ది రోజులుగా ఇక్కడ పర్యటిస్తున్న నేను అమెరికా–భారత్? వ్యూహాత్మక కూటమి గురించి, అది అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమైనదో నిరంతరం చెబుతూనే ఉన్నాను. ఈ రోజు కుదిరిన ఒప్పందమే దానికి ప్రత్యక్ష నిదర్శనం” అని అన్నారు. భారత్?, అమెరికాలు తమ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలకు (ఇన్నోవేషన్ ఎకానమీ) అవసరమైన వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాలను, వాటి సరఫరా గొలుసులను సురక్షితం చేయడం ద్వారా సమాన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని రూబియో నొక్కి చెప్పారు.

**చైనా గుత్తాధిపత్యానికి చెక్?**

హై–టెక్? ఎలక్ట్రానిక్స్?, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీస్?, రక్షణ వ్యవస్థలు, ఈవీ తయారీలో ఈ వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. ప్రస్తుతం చైనా వీటి గ్లోబల్ ప్రాసెసింగ్ మార్కెట్లో ఏకచ్ఛాత్రాధిపత్యం చెలాయిస్తోంది. అందుకే చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి, సప్లై చైన్?లను వైవిధ్యపరచడానికి అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చారిత్రాత్మక డీల్?ను భారత్?–అమెరికాలు కుదుర్చుకున్నాయి.

## బాల్య వివాహాలు - బ్రతుకు ఆగం.



**చింతకాని  పెన్ సత్తా, మే 26:ప్రతినిధి.**బాల్య వివాహాలు అరికట్టాలని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని  ఐసిడిఎస్ ఆధ్వర్యంలో.. అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి హాజరై గ్రామంలోని  18 సంవత్సరాల పూర్తయిన తర్వాత నే పిల్లలకి వివాహం చేయాలని, చిన్నవయసులో బాల్య వివాహాలు చేయకూడదని, బాల్య వివాహాలు చెయ్యటం చట్టరీత్యా నేరం అని, గ్రామంలోని తల్లిదండ్రులకు అవగాహన. కల్పించారు. ఈ కార్యక్రమంలో... జగన్నాధపురం అంగన్వాడీ టీచర్ కాశీమల వెంకమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి వెళ్కు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి .



**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం  పెన్ సత్తా, మే 26:** మాదిగ యువత వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి
బండారి సురేందర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు .  గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు.పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ  ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్ళ కార్యక్రమంలో భాగంగా  ధర్మ సాగర్ మండలంలోని రాపకపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పులిపాక చిరంజీవి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన గద్దె నిర్మాణం కొరకు పనులు ప్రారంభం కావడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగలు స్థానిక సర్పంచ్ కందుకూరి జయేందర్ తో కలిసి ముగ్గు పోసి పనులు ప్రారంభం చెయ్యటం జరిగింది. అనంతరం ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ లు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ  పోరాట ఫలితంగా ఎస్సీల వర్గీకరణ సాధించుకున్నామని పోరాటాల ఫలితంగా సాధించుకున్న వర్గీకరణ ఫలాలను గ్రామంలోని చదువుకున్న యువత అందిపుచ్చుకోవాలని  చదువు మధ్యలో ఆపిన విద్యార్థులు మల్లి చదువు పైన దృష్టి సారించాలని చదువుకోవాలని ఉత్సాహంతో ఉన్న యువతకు ఎమ్మార్పీఎస్ అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి , మండల ఇన్చార్జి గంగరాపు శ్రీనివాస్ మాదిగ సమన్వయం చెయ్యటం జరిగింది.
ఈ కార్యక్రమంలోఇమ్మడి సురేష్ ఉప సర్పంచ్ , కందుకూరి కరుణాకర్ మాదిగ, కందుకూరి శ్యామ్ సుందర్ మాదిగ, ఇమ్మడి ఉప్పలయ్య మాదిగ,  ఇమ్మడి కరుణాకర్ మాదిగ , వస్కుల దేవరాజ్ మాదిగ , కందుకూరి కరణ్ మాదిగ , కందుకూరి మల్లేశం మాదిగ  తదితరులు పాల్గొన్నారు.

## కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరం.

- **బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.**
- **వీధి కుక్కల నివారణకు అధికారులు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలి.**
- **ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.**
- **సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /  పెన్ సత్తా, మే 26:**కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరమని, బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీ, చాటివారిగూడెం గ్రామపంచాయతీకి చెందిన మారె రాములమ్మ (50) అనే మహిళ కుక్కకాటుతో మృతి చెందగా, సోమవారం ఆమె భౌతికకాయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, కుక్కకాటు వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాములమ్మ మృతి పట్ల తన గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు గట్టి చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివ రావు మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కాగా నివాళులర్పించిన వారిలో జ్యోతిబసు, పిచ్చయ్య, మిరియాల రాము, లక్ష్మయ్య, జాన్సన్, క్రాంతి, రాజేష్ కళ్యాణ్ జ్ఞానముత్యం తదితరులు ఉన్నారు.

# కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో  చలివేంద్రం







**అనకాపల్లి, పెన్ సత్తా, మే 26:**జీవీఎంసీ 84 వ వార్డు కోట్ని వీధిలో రోజు రోజుకి పెరిగిపోతున్న ఉష్ణోగ్రతల ద్రుశ్యా  ప్రజలకు దాహం తీర్చేందుకు 84 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలకు కళ్యాణ్ దాహం తీర్చేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ ఆదేశం మేరకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధురి నాయుడు, సిరసపల్లి సాంబశివ, ముమ్మిన పైడిరాజు, మల్లవరపు ఈశ్వరరావు, పలక తిరునాద్, సంతోష్, మొగ్గ రమేష్, ఐ వి కృష్ణారావు, కరణం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి సమయంలో కూడా మొక్కజొన్న అన్‌లోడింగ్ కొనసాగేలా చర్యలు చేపట్టాలి..



- **ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  పెన్ సత్తా, మే 26:**లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారు చిలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు.
బంగారు చిలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, సమ్మెట, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు.
అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని, ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
హమాలీలతో మాట్లాడిన కలెక్టర్, ఒక్క లారీ అన్‌లోడింగ్ కు ఎంత సమయం పడుతోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పూర్తి స్థితిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పనుల ఆలస్యానికి గల కారణాలను వివరంగా నివేదించాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకున్న కాంట్రాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వం రూ.05 కోట్ల వ్యయంతో మహిళా సాధికారతకు వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువు లోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఎప్పటిలోగా పూర్తి అవుతాయో అధికారులను ఆరాతీశారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సంఖ్యలో కార్మికులను నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
భవనంలోని ప్రతి బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.
ఈ పరిశీలనలో తాసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందాం.

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర పిలుపు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  పెన్ సత్తా, మే 26:**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ వారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రయత్నించినప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలో మహాధర్నా నిర్వహించి అడ్డుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కార్యవర్గ సమావేశం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగింది.సంఘం గౌరవాధ్యక్షులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశానికి మిరియాల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ  బొగ్గు గనుల శాఖ పార్లమెంటరీ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను సింగరేణి సంస్థను కాపాడేందుకు పోరాడుతానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్ర నష్టాల్లో ఉన్న ఈ సంస్థను బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లాభాల బాట పట్టించారని వివరించారు. సింగరేణి సంస్థ,ఇందులో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు సంపూర్ణ అవగాహన ఉందని, సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ మంత్రి కిషన్ రెడ్డి,సీఎండీ జ్యోతిబుద్ధ ప్రసాద్ లతో పలుమార్లు మాట్లాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ సంస్థకు 125 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని,ఇది ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు కేసీఆర్ మార్గనిర్దేశంతో పార్లమెంటులో పోరాడుతానని, ప్రధాని నరేంద్రమోడీతో మాట్లాడుతానని ఎంపీ వద్దిరాజు చెప్పారు. సింగరేణిలో పని చేస్తున్న యువ కార్మికులు సంఘంలో చురుకైన పాత్ర పోషించే విధంగా మరింత ప్రోత్సహిస్తూ,కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమందరం అంకితభావంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు అన్నారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పుట్టా మధుకర్,బాల్క సుమన్, దివాకర్ రావు,గండ్ర వెంకటరమణా రెడ్డి,రేగా కాంతారావు, బానోతు హరిప్రియ,దుర్గం చిన్నయ్య, దిండిగల రాజేందర్,చిరుమళ్ల రాకేష్,కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరులైన కార్మికులు,ఉద్యమకారులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు,"జై తెలంగాణ జైజై తెలంగాణ",జై సింగరేణి జైజై సింగరేణి","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి "అంటూ నినాదాలు చేశారు.




## వేం నరేందర్ రెడ్డితో భద్రాచలం కాంగ్రెస్ నాయకుల భేటీ....





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  పెన్ సత్తా, మే 26:**హైదరాబాద్‌లో ముమ్మర రాజకీయ సందడి వేం నరేందర్ రెడ్డితో భద్రాచలం కాంగ్రెస్ నాయకుల భేటీ తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు మరియు రాజ్యసభ సభ్యులు (ఎంపీ) వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డితో పాటు మరికొందరు ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించిన పలు రాజకీయ, స్థానిక అభివృద్ధి అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం స్వీకరించిన లయన్ గాదె మాధవరెడ్డి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  పెన్ సత్తా, మే 26:**ప్రముఖ వైద్య నిపుణులు, మారుతీ నర్సింగ్ కాలేజ్ కరస్పాండెంట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి లయన్ గాదె మాధవరెడ్డికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయడంలో గాదె మాధవరెడ్డి సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.
సభ్యత్వాన్ని ఆహ్వానించి అందజేసిన డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావుకి లయన్ గాదె మాధవరెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి , సామాజిక సేవకులు మరియు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## బోరు మోటార్ల వైర్ల దొంగతనం కేసులో ఒక వ్యక్తి అరెస్ట్

- ఎస్సై వీరేందర్ చింతకాని




**చింతకాని పెన్ సత్తా, మే 26:ప్రతినిధి.** జగన్నాధపురం మరియు పందులపల్లి గ్రామ శివార్లలోని పంట పొలాల్లో రైతులు ఏర్పాటు చేసిన బోరు మోటార్ల వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు రైతులు ఫిర్యాదు చేయగా, దానిపై చింతకాని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

నామవరం ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శీలం నాగరాజు, తండ్రి వెంకన్న నివాసం జగన్నాధపురం గ్రామం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, తాను మద్యం సేవించడం మరియు జల్సాలకు అలవాటు పడి ఈ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.

అతని వద్ద నుండి దొంగతనం చేసిన వైర్లను కాల్చి పొందిన సుమారు 3.3 కిలోల కాపర్ వైర్ మరియు వాటిలోంచి కొంత వైరు అమ్మగా వచ్చిన రూ.20,000/- నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి ఈ రోజు రిమాండ్‌కు తరలించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ చౌదరి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామినేని రామారావు హత్య కేసులోని నిజమైన దోషులని వీలైనంత త్వరగా అరెస్ట్ చేయాలని

- కమిషనర్ సునీల్ దత్ కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ , చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్



**చింతకాని పెన్ సత్తా, మే 26:ప్రతినిధి.** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు సామినేని గారి హత్య చేసిన దోషులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కమిషనర్ సునీల్ దత్ గారి కలిసి వినతి పత్రం అందజేశారు.

హత్య జరిగిన రోజునే తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఉ స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని తెలిపారులి కానీ సిపిఎం నాయకులు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పై పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు పై లేనిపోని అసత్య ప్రచారాలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు దూరమని తెలియజేస్తూ.. పోలీస్ వారు నిజాయితీగా 21 మందికి నోటీసులు ఇస్తే పోలీస్ వారికి సహకరించి పోలియోగ్రాఫ్ పరీక్షకు వెళ్లి వారు కాదని నిజనిర్ధారణ తేల్చారులి.అయిన కుటిల రాజకీయాల కోసం వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఉనికిని కాపాడటం కోసమే కాంగ్రెస్ నాయకులు పై లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.

కుటుంబ సభ్యులు నోరు తెరిస్తే చిక్కుముడి వీడుతుందని పేర్కొన్నారు. అయిన కానీ రాజకీయ లబ్దికోసం సిపిఎం నాయకులు అవాక్కులు చవాకులు మాట్లాడుతూ.. శవ రాజకీయాలు సిపిఎం నాయకులు చేస్తున్నారని దుయ్యబట్టారు.లిద

## బర్తడే వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**చింతకాని పెన్ సత్తా, మే 26: ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలో తిరుమలాపురం గ్రామానికి చెందిన బండి గోపినాథ్ - వర్షకుమారి దంపతులు కుమారుడు యోగేశ్వరరావు బర్త్డే వేడుకలు వారి ఇంటి ఆవరణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగేశ్వరరావు కు బర్త్ డే విషెస్ చెప్పి కేక్ కట్ చేసి,అక్షింతలేసి ఆశీర్వదించారు.గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావడంతో పాటు, గ్రామస్తుల వ్యక్తిగత వేడుకల్లో సర్పంచ్ పాల్గొనడం గ్రామ ప్రజల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది. ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గోగుల నరసింహారావు, బండి రామారావు. బండి సైదులు. గోగుల ప్రసాద్, బండి యాకోబు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 5న భువనగిరిలో భారీ బహిరంగ సభ..



- బెల్లి లలితను అగ్రవర్ణాలే హత్య చేశాయి..
- బెల్లి లలిత వర్ధంతి సభకు హాజరైన టీఆర్పీ నాయకులు..
- సామాజిక తెలంగాణ ను సాధించడమే బెల్లి లలితకు నిజమైన నివాళి...
- అగ్రవర్ణ రాజకీయ పార్టీల ఆట కట్టిస్తాం..
- భువనగిరి సభతో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు ఖాయం..
- ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాల్సిందే..
- తెలంగాణలోని బీసీ వర్గాలకు తీన్మార్ మల్లన్న నాయకత్వం శ్రీరామరక్ష..
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారానే అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుంది..
- టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్, యాదవ్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్
- తెలంగాణ గానకోకిల బెల్లి లలితక్కకు ఘన నివాళి అర్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు
- చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్ యాదవ్

**భువనగిరి జిల్లా: పెన్ సత్తా, మే 26:** తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమాలకు తన గొంతుకతో ప్రాణం పోసిన సబ్బండ వర్గాల సాంస్కృతిక సారథి, తెలంగాణ గానకోకిల బెల్లి లలితక్క వర్ధంతి వేడుకలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. లలితక్క చిత్రపటానికి పూలమాలలు వేసి, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. అనంతరం భువనగిరి పట్టణంలోని ప్రైవేట్ హోటల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీ కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఎలుగెత్తి చాటిన వారందరినీ అగ్రవర్ణాలు హత్య చేశారని ఆరోపించారు.. బెల్లి లలిత హత్య వెనకాల కూడా ఈ అగ్రవర్ణాలే ఉన్నాయని అన్నారు భువనగిరి పరిసర ప్రాంతాల్లోని అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణలో అట్టడుగు వర్గాలకు అధికారాన్ని అందించే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పురుడు పోసుకుందన్నారు... తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జులై 5వ తేదీన భువనగిరి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని తెలిపారు ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ వర్గాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ, నాటి పాలకుల అరాచకాలపై, భూస్వామ్య శక్తులపై నిప్పులు చెరిగారు.ఒక బెల్లి లలితని హత్య చేస్తే తెలంగాణ ఉద్యమ పాట ఆగిపోతుందని భ్రమపడ్డ నాటి అరాచక పాలకులు, హంతక ముఠాలు ఇవాళ కాలగర్భంలో కలిసిపోయాయయని అన్నారు.కానీ లలితక్క పాడిన ప్రతి పాట కోట్ల మంది బహుజనుల గుండెల్లో విప్లవ జ్వాలగా ఎగసిపడుతోందని తెలిపారు..ఆమె శరీరాన్ని 17 ముక్కలుగా చేసిన భయపడకుండా, వేలాది మంది ఉద్యమకారులు పుట్టుకొచ్చి తెలంగాణ జెండా ఎత్తారు" అని అన్నారు..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటికీ, బడుగు, బలహీన వర్గాల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని జానయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. లలితక్క కలలుగన్న సామాజిక తెలంగాణ, సబ్బండ వర్గాల రాజ్యాధికారం సాధించే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ విశ్రమించదని, బహుజనుల హక్కులను కాలరాస్తున్న ద్రోహుల గుండెల్లో నిద్రపోతామని ఆయన హెచ్చరించారు.

**అణగారిన వర్గాల ఆయుధం లలితక్క: పటేల్ వనజ**

పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ మాట్లాడుతూ, లలితక్కను భౌతికంగా హత్య చేసిన ఆమె పోరాట స్ఫూర్తిని ఎవరూ చంపలేరన్నారు.బెల్లి లలిత కేవలం ఒక గాయని మాత్రమే కాదు..అణగారిన వర్గాల ఆయుధం అన్నారు..భువనగిరిని పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ రక్కసిపై, నాడు ఇక్కడి భూస్వాములు చేసిన అరాచకాలపై సింహస్వప్నమై గర్జించిన వీరనారి అని కొనియాడారు.. ఒక బహుజన మహిళ ప్రశ్నించే స్థాయికి ఎదిగితే ఓర్వలేకనే నాటి పాలకులు ఇంతటి పాశవిక హత్యకు తెగబడ్డారు అన్న ఆమె నేడు తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై, హక్కుల సాధన కోసం లలితక్క స్ఫూర్తితో తిరగబడాలి అని మహిళా లోకానికి పిలుపునిచ్చారు . నాడు లలితక్కను పొట్టనబెట్టుకున్న శక్తులకు, నేటి అరాచక పాలకులకు బీసీ మహిళల చేతిలో దిమ్మతిరిగే రోజులు దగ్గరపడ్డాయన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్, మైల వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, కొక్కల కొండ మనోజ్, పిట్టల శంకర్, చంద్రశేఖర్, ప్రవీణ్, ప్రసన్నకుమారి, కొమిరె శెట్టి నరసింహులు, పూజారి సత్యనారాయణ, గట్ల రాజన్న, జనార్ధన్, గట్ల సదానందం, రాష్ట్ర నాయకులు, మహిళా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నేతలు, జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

## నేడుఖమ్మం లో సప్తపది ఏసీ ఫంక్షన్ హాల్ లో జాతీయ మహానాడు మహా పండుగ కార్యక్రమం .

**చింతకాని పెన్ సత్తా, మే 26:ప్రతినిధి.** చింతకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు సీనియర్ నాయకులకు క్రియాశీలక సభ్యులకు విజ్ఞప్తి నేడు మే 27 28 తేదీల్లో అమరావతిలో జరిగే జాతీయ మహానాడు పండుగ సందర్భంగా వర్చువల్ గా ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతున్నది నేడు ఎల్లుండి ఖమ్మం సప్తపది ఏసీ ఫంక్షన్ హాల్ నందు జాతీయ మహానాడు లో భాగంగా ప్రవేశపెట్టే తీర్మానాలను స్క్రీన్ మీద వీక్షించటం డైరెక్ట్ లైవ్ ద్వారా జరుగును కావున చింతకాని మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు సీనియర్ నాయకులు క్రియాశీలక సభ్యులు అందరూ నేడు 10:00 కల్లా సప్తపది ఫంక్షన్ హాల్ లో హాజరుకావాలని కోరుచున్నాము అలాగే 28వ తారీకు జరిగే నందమూరి తారక రామారావు గారి జన్మదిన కార్యక్రమం అదే ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుంది కావున అందరూ హాజరు కావాలని కోరుచున్నాము

గమనిక ఈ రెండు రోజులు కూడా ప్రతినిధులకు అల్పాహారం చక్కటి విందు భోజనం జిల్లా టిడిపి అడహక్ కమిటీ వారు ఏర్పాటు చేస్తున్నారు కావున సకాలంలో హాజరు కావాలని మనవి




తేలు కుంట్ల శ్రీనివాసరావు
మండల టిడిపి అధ్యక్షులు
మరియు మండల కమిటీ

## కోహెడ ఫ్రూట్ మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన: ఎమ్మెల్యే, అధికారులు..





**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పెన్ సత్తా, మే 26:** రంగారెడ్డి జిల్లా కోహెడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫ్రూట్ మార్కెట్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. మార్కెట్ నిర్మాణ పనులు, శంకుస్థాపన ఏర్పాట్లపై అధికారులు అక్కడే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జూన్ 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్రూట్ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు తాము వచ్చినట్లు చెప్పారు. పట్టాలు కలిగిన రైతులందరికీ ప్రభుత్వం తరఫున న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమం విజయవంతానికి రైతులు సహకరించాలని కోరారు.

మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభకు పెద్దఎత్తున రైతులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వమని అన్నారు. రైతులతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపామని, ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరూ అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని, స్థానిక ప్రజల భవిష్యత్తుకు ఇది దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సమస్యలపై అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 3న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక రైతులు, ప్రజలకు పిలుపునిచ్చారు. సందర్భంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కరాచారి, డైరెక్టర్లు దోమలపల్లి అంజయ్య, పన్యాల జైపాల్ రెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఉన్నత శ్రేణి అధికారి శ్రీనివాస్, అధికారులు తదితరులు హాజరయ్యారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



**చింతకాని పెన్ సత్తా, మే 26: ప్రతినిధి.** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థికడ విద్యుత్,శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో.. మంజూరైన నాగులవంచ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కందిమల్ల రమాదేవి-నారాయణ దంపతలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగని రాంబాయి, శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు కోదండరామస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం,ఉప సర్పంచ్ అంబటి శరత్, వెచ్చ మంగయ్య,మద్దినేని వెంకటేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుడు యడ్ల పల్లి పుల్లయ్యకు నివాళులర్పించిన న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**చింతకాని పెన్ సత్తా, మే 26: ప్రతినిధి.** నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు యడ్లపల్లి పుల్లయ్య (96) గారి పార్థివ దేహానికి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య మూడు రంగుల కండువా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ 11వ వార్డు సభ్యులు గురిజాల జయకుమార్, కాంగ్రెస్ నాయకులు మల్లంపల్లి సతీష్, నెల్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన కొన్ని నెలల తర్వాత, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఇప్పుడు చినాబ్ నదికి సంబంధించిన రెండు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇవి భారత్‌కు తన సొంత నీటి వనరుల వినియోగాన్ని బలోపేతం చేయడంతో పాటు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టుల్లో ఒకటి హిమాచల్‌లో ఒక కీలకమైన సొరంగ ప్రాజెక్టు. దీనిని సరిగ్గా దశాబ్దం క్రితం అదే రాష్ట్రానికి చెందిన ఒక పరిశోధకుడు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కేంద్రం ఆమోదం తెలిపిన వాటిలో ఒకటి హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్–బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్. దీని అంచనా వ్యయం రూ. 2352 కోట్లు. ఈ ప్రాజెక్ట్ కింద చినాబ్ నది నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్ నదిలోకి మళ్లిస్తారు. చినాబ్ నీరు భారత్?కు చెందినప్పటికీ, సింధు జలాల ఒప్పందం కారణంగా గతంలో పాకిస్థాన్‌కు ప్రవహించేది. అయితే ఆ ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా భారత్? ఇప్పుడు ఆ నీటి నుంచి ప్రయోజనం పొందుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఇక రెండో ప్రాజెక్ట్ జమ్మూ కశ్మీర్‌కు సంబంధించినది. ఇందులో భాగంగా సలాల్ డ్యామ్ ప్రాజెక్ట్ వద్ద పూడికతీత పనులు చేపడతారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ. 268 కోట్లు. మొత్తం రూ. 2600 కోట్లకు పైగా విలువైన ఈ రెండు ప్రాజెక్టుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. బియాస్ నది నిరంతరం ప్రవహించడంతో విద్యుత్ ఉత్పత్తి పెరిగి ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న హిమాచల్?కు లాభం జరిగే అవకాశం ఉందని తెలిపారు.

**ప్రాజెక్ట్ పూర్తి వివరాలు**

చినాబ్- బియాస్ అనుసంధాన సొరంగ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్?లోని లాహౌల్–స్పితి గిరిజన జిల్లాలో రానుంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (చీవ్రూజ) చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో 8.7 కిలోమీటర్ల పొడవైన సొరంగం నిర్మాణం కూడా ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత చినాబ్ బేసిన్‌లోని అదనపు నీటిని హిమాచల్‌లోని బియాస్ నది వ్యవస్థలోకి మళ్లిస్తారు. ఈ సొరంగం రెండు బేసిన్‌ల మధ్య నదులను అనుసంధానించే ప్రాజెక్ట్?లో కీలకం. చినాబ్ ఉపనది అయిన చంద్రభాగ నది నుంచి నీటిని జల నిర్మాణాలు, సొరంగాల ద్వారా బియాస్ బేసిన్ వైపు మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా లాహౌల్ లోయలో చంద్ర నదిపై 19 మీటర్ల ఎత్తైన బ్యారేజీని నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. దీని మళ్లింపు కేంద్రం కోక్సర్ గ్రామం సమీపంలో ఉంటుంది.

**హిమాచల్‌కు చెందిన నిపుణుడి కృషి**

చినాబ్ ఉపనది చంద్రభాగ నదికి సంబంధించిన ఒక



ఆలోచనను సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ శర్మ ప్రతిపాదించారు. పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందంలో మార్పుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆయన, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తన ప్రతిపాదనలతో ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంఓ), జలవనరుల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. తాజాగా ఈ రెండు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపడంతో హిమాచల్ నిపుణుడి ఆలోచనకు రూపం దాల్చింది

"చినాబ్, వితస్తా (జీలం) నదులు భారతదేశంలోనే ఉద్భవిస్తాయి. సింధు జలాల ఒప్పందం అనేది ఆచరణ సాధ్యం కానిది. ఇది భారత్? తన సొంత జలవనరులను పూర్తిగా వినియోగించుకోకుండా అడ్డుకుంది. పహల్గాం దాడి తర్వాత భారత్? ఆ ఒప్పందాన్ని నిలిపివేసి సరైన పని చేసింది. ముఖ్యంగా అంతర్జాతీయ ఒత్తిడికి లొంగలేదు." అని ప్రవీణ్? శర్మ అన్నారు.

2016లో తాను రాసిన ఒక వివరణాత్మక వ్యాసం ద్వారా ఈ ఒప్పందంపై కేంద్రం దృష్టిని మొదటిసారిగా వెళ్లిందని శర్మ చెప్పారు. పంజాబ్, హరియాణల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న సట్లెజ్–యమునా లింక్ (ఎస్‌వైఎల్) వివాదానికి కూడా ఆయన ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు. "భాక్రా డ్యామ్‌లో తగినంత నీరు అందుబాటులో ఉంటేనే ఎస్‌వైఎల్ కాలువ సరిగ్గా పనిచేయగలదు. లాహౌల్–స్పితిలోని చంద్రభాగ నది నుంచి నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్‌లోకి మళ్లించినట్లయితే ఇది సాధ్యమవుతుంది." అని అన్నారు. చంద్రభాగ నదీ పరివాహక ప్రాంతం 11,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని శర్మ అంచనా వేశారు. లాహౌల్‌లోని ఛత్రు వద్ద ఒక చిన్న ఆనకట్ట నిర్మించి చంద్ర నదిని మనాలి వైపు మళ్లిస్తే, 700 మీటర్ల ఎత్తులో కేవలం 8 కిలోమీటర్ల సొరంగం ద్వారానే 3,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.

**పంజాబ్–హరియాణ జల వివాదం**

పంజాబ్, హరియాణల మధ్య వివాదం రావి, బియాస్ నదుల నీటి పంపిణీ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఈ వివాదానికి అతిపెద్ద అంశం సట్లెజ్–యమునా లింక్ (ఎస్‌వైఎల్) కాలువ ప్రాజెక్ట్. 1966లో పంజాబ్ నుంచి హరియాణను వేరు చేసిన తర్వాత ఈ వివాదం ప్రారంభమైంది. ఇది నదీ జలాల పంపిణీపై విభేదాలకు దారితీసింది. 1976లో పంజాబ్, హరియాణలకు చెరో 3.5 మిలియన్ ఎకరా అడుగుల (ఎంఏఎఫ్) అదనపు రావి–బియాస్ జలాలను కేంద్రం కేటాయించింది. తర్వాత 1981లో పంజాబ్, హరియాణ, రాజస్థాన్ రాష్ట్రాలు జల–పంపకం ఒప్పందాన్ని అమలు చేయడానికి ఒక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం కిందనే ఎస్‌వైఎల్ కాలువ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఈ ప్రతిపాదిత ఎస్‌వైఎల్ కాలువ 214 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ కాలువ ద్వారా పంజాబ్ నుంచి హరియాణకు రావి–బియాస్ నదుల నుంచి నీటిని సరఫరా చేయాల్సి ఉంది. దీని మొత్తం పొడవులో 122 కిలోమీటర్లు పంజాబ్‌లో, 92 కిలోమీటర్లు హరియాణలో నిర్మించాల్సి ఉంది. హరియాణ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాన్ని చాలా కాలం క్రితమే పూర్తి చేసింది. అయితే, పంజాబ్ 1982లో నిర్మాణం ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత పనులను నిలిపివేసింది. 1990లో ఈ కాలువ చీఫ్ ఇంజనీర్ హత్యకు గురవడంతో నిర్మాణం నిలిచిపోయింది. పూర్తయిన కాలువలోని కొన్ని భాగాలను ఆ తర్వాత మట్టితో పూడ్చివేశారు. "ఈ ప్రాజెక్ట్ దేశానికి, హిమాచల్ ప్రదేశ్? ప్రజలకు ప్రయోజనకరమైనది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ చర్య చాలా అవసరం. ఏదేమైనా దేశ నీటి వనరులను ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలి. ఈ ప్రాజెక్ట్ ద్వారా చినాబ్ నీటి ప్రతి చుక్కను ఉపయోగించుకోవడమే కాకుండా బియాస్ నదికి కూడా మళ్లించుకోవచ్చు. ముఖ్యంగా హిమాచల్ విద్యుత్? ఉత్పత్తి రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుంది."

రాజ్‌కుమార్ వర్మ, జలవిద్యుత్ నిపుణుడు "నరేంద్ర మోదీ ప్రభుత్వం మొదట సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత ఇప్పుడు దేశ నదీ జలాలను ఇక్కడి ప్రజల కోసమే ఉపయోగించాలని నిర్ణయించింది. చినాబ్, జీలం నదులపై రెండు ప్రాజెక్టులకు ఆమోదం లభించడం హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూరుస్తుంది. చినాబ్ ఉపనది చంద్రభాగ నది మళ్లింపు నీటి కొరతను పరిష్కరించడంలో సహాయపడటమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తికి కొత్త అవకాశాలను కల్పిస్తుంది." అని బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కరణ్ నందా అన్నారు. "చినాబ్, వితస్తా నదుల జలాలు మనవే. భవిష్యత్తులోనూ మనవిగానే ఉంటాయి. ఈ వనరులను ఇకపై మన పౌరుల కోసమే వినియోగిస్తాం. సింధు జలాల ఒప్పందాన్ని దేశానికి ప్రయోజనకరమైనదిగా పరిగణించలేము. ఈ ప్రాజెక్టు ద్వారా సరిహద్దు బయట నుంచి వచ్చే ఉగ్రవాదానికి భారతదేశం తగిన రీతిలో గట్టి సమాధానం ఇస్తుంది." రచయిత–సంపాదకుడు నవనీత్ శర్మ అన్నారు.

# కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

కేంద్రీకృత ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా క్వాడ్ దేశాలు (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించేందుకు ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ఆవిష్కరించాయి. ఈ మేరకు భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సంయుక్తంగా 'క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను విడుదల చేశాయి.

**ఫ్రేమ్‌వర్క్‌లో కీలక అంశాలు**

ఈ ఫ్రేమ్‌వర్క్ అధునాతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధన వ్యవస్థలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలీ కమ్యూనికేషన్లు, రక్షణ రంగ తయారీకి అవసరమైన కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి, పునరుద్ధరణలో సహకారానికి ఒక విస్తృతమైన మార్గసూచిగా మారనుంది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఇంధన సమస్యలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు ఢిల్లీలో సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది.

**ఢిల్లీలో క్వాడ్ సమావేశం**

కాగా, ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం మంగళవారం జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాకు చెందిన విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రపంచ ఇంధన పరివర్తన, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాల లభ్యతకు సంబంధించి సరఫరా గొలుసులోని బలహీనతలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో 'క్వాడ్ క్రిటికల్



మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను నాలుగు దేశాలు విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద క్వాడ్ భాగస్వాములు ఆర్థిక విధాన సాధనాలు, వ్యూహాత్మక పెట్టుబడులు ద్వారా సురక్షితమైన, వైవిధ్యమైన, న్యాయమైన ఖనిజ మార్కెట్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుగల ఆర్థిక యంత్రాంగాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించాలనే ప్రతిపాదన ఈ చొరవలో ఒక ప్రధానాంశంగా ఉంది. రుణ సాయం, హామీలు, బీమా, ఈక్విటీ భాగస్వామ్యం, వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాణిజ్య ఆఫ్టేక్ ఏర్పాట్లు ఉండవచ్చని ఫ్రేమ్‌వర్క్ తెలియజేస్తోంది. క్వాడ్ దేశాలు 'క్వాడ్ నెక్సస్' ఉన్న ప్రాజెక్టులను గుర్తించి, వాటికి మద్దతు ఇవ్వాలని కూడా యోచిస్తున్నాయి. ఈ చొరవ ప్రపంచ కీలక ఖనిజ సరఫరా గొలుసులలో అధిక కేంద్రీకరణను తగ్గించడంతో పాటు, ఇండో–పసిఫిక్ ప్రాంతమంతటా పారిశ్రామిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫ్రేమ్‌వర్క్ నియంత్రణా సమన్వయం, జాతీయ భద్రతా రక్షణ చర్యలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఫేమ్‌వర్క్‌లో అనుమతులు, లైసెన్సింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, వనరుల అంచనాలో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి విషయాలలో తాము సహకరించుకుంటామని క్వాడ్ సభ్యదేశాలు తెలిపాయి.

# జూన్ 1 నుంచి 'ధరల బాదుడు' మొదలా?

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది కేవలం వాహనదారులకు షాక్ మాత్రమే కాదు.. రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా? అనే చర్చ మొదలైంది. అమెరికా–-ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు. అయితే ఈ పెంపు ప్రభావం ప్రతి ఇంటి బడ్జెట్‌ను కుదిపేసే పరిస్థితి రావొచ్చని నిపుణులు అంటున్నారు. ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది. ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర. కూరగాయల నుంచి పాలు వరకు.. ఆన్‌లైన్ డెలివరీ నుంచి విమాన టికెట్ల వరకు.. అన్నీ డీజిల్, పెట్రోల్‌పైనే ఆధారపడతాయి. దాంతో ఇంధన ధరలు పెరిగిన ప్రతిసారీ ఆ ప్రభావం సామాన్యుడి జేబుపైనే పడుతుంది. ముందుగా ప్రజా రవాణాలో బస్సులు, ఆటోలు, క్యాబ్‌లు, ట్యాక్సీల ఛార్జీలు పెరగొచ్చని తెలుస్తోంది. సరుకు రవాణా ఖర్చులు పెరిగితే మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, పాల ధరలు మరింత పెరగొచ్చు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు పెరిగాయి. త్వరలోనే గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ రేట్లు కూడా పెరగొచ్చని అంచనా. ఇక ఫుడ్ డెలివరీ యాప్‌లు, ఈ–కామర్స్ కంపెనీలు కూడా డెలివరీ ఛార్జీలను పెంచవచ్చు. ప్రస్తుతం డిస్కౌంట్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్న కంపెనీలు.. పెరిగిన లాజిస్టిక్స్ ఖర్చుల కారణంగా ఆ ఆఫర్లను తగ్గించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉంది. ట్రాక్టర్లు, మోటార్లు, నీటి పంపులు వంటి వ్యవసాయ పరికరాల కోసం రైతులు డీజిల్‌పైనే ఆధారపడతారు. డీజిల్ ధరలు పెరగడం వల్ల సాగు ఖర్చులు పెరిగి.. చివరకు ఆ భారం ఆహార ధరల రూపంలో ప్రజలపైనే పడుతుంది. ఇప్పటివరకు ఇన్‌ఫ్లేషన్‌ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తూ వచ్చింది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడం, అమెరికా–-ఇరాన్ ఉద్రిక్తతలు చల్లారే సూచనలు లేకపోవడం, హర్మూజ్‌లో అనిశ్చితితో రాబోయే రోజుల్లో మరిన్ని ధరల పెంపు తప్పదన్న చర్చ వినిపిస్తోంది.

## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు



దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సంపన్న స్నేహితులకు ప్రజలను నుంచి దోచిపెడుతున్నారని ఆరోపణలు గుప్పించింది. గత 12 రోజుల్లోనే నాలుగు సార్లు సీఎన్‌జీ ధరలు పెంచారని పేర్కొంటూ ప్రధాని మోదీ 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్' అంటూ వ్యగ్యాస్త్రాలు సంధించింది. ఢిల్లీలో సీఎన్‌జీ ధరలను మంగళవారం కిలోకు రూ.2 కేంద్ర ప్రభుతం పెంచింది. తాజా పెంపుతో దేశ రాజధానిలో సీఎన్‌జీ ధర రూ.83.09కి చేరింది. గత 15 రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం నాలుగోసారి ధరలను పెంచింది. మే 15, 26 తేదీల్లో రూ.2 చొప్పున, మే 18, 23 తేదీల్లో రూ.1 చొప్పున ధరలు పెరిగినట్లు కాంగ్రెస్ విమర్శించింది. సీఎన్?జీ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సోషల్? మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించింది. "ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ ప్రజలపై కొరడా ఝులిపించారు. సీఎన్‌జీని మళ్లీ రూ.2 పెంచారు. కేవలం 12 రోజుల్లోనే రూ.6 పెరిగింది" అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెట్టింది.

సామాన్య ప్రయాణికులపై ప్రభావం ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలో అత్యధిక సంఖ్యలో క్యాబ్‌లు, ఆటోలు, టాక్సీలు, పబ్లిక్ రవాణా వాహనాలు సీఎన్‌జీపైనే నడుస్తుంటాయి. వరుసగా ధరలు పెరుగుతుండటం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ ప్రభావం సామాన్య ప్రయాణీకులపై పడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధనంగా భావించే సీఎన్‌జీ ధరలు కూడా ఇలా రికార్డు స్థాయికి చేరుతుండటం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఈ ఇబ్బంది కేవలం ఢిల్లీ వాహనదారులకు మాత్రమే. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంధన కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వరుసగా పెరుగుతుండటంతో రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు మరింత అధికమయ్యే పరిస్థితి నెలకొంది.

**విమర్శలను ఖండించిన కేంద్రం**

సీఎన్?జీ ధరల పెంపుపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడంతో వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 27న పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల కేంద్రానికి సుమారు రూ.14 వేల కోట్ల పన్ను ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు.

**గత 12 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం : మనీశ్ తివారీ**

కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుపడుతూ, బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? ఇటీవల ప్రస్తావించిన ఇంధనం, ఎరువులు, ఫారిన్ ఎక్స్ఛేంజ్ సంక్షోభాలపై స్పందించిన తివారీ గత 12 ఏళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసమే దీనికి కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన విమర్శలు చేశారు. దేశంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటం పెరిగిందని తివారీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ అవసరాల్లో 88 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.102.12కి చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఎరువుల దిగుమతుల ఖర్చు 2025–26 ఆర్థిక సంవత్సరానికి 18 బిలియన్ డాలర్లకు చేరిందని, 2013–14లో ఇది కేవలం 6.58 బిలియన్ డాలర్లే అని పేర్కొన్నారు. విదేశీ మారకపు విలువ విషయంలో కూడా రూపాయి బలహీనపడిందని, 2014 మే 16న ఒక డాలర్ విలువ రూ.58.50 ఉండగా ప్రస్తుతం అది రూ.95.32కు చేరిందని వివరించారు.

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్, ప్రాసెసింగ్, వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్–అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, "వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్?), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్?) మైనింగ్?, ప్రాసెసింగ్?, వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్–అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్?వర్క్?పై సంతకాలు చేస్తున్నాము" అని ప్రకటించారు. క్వాడ్ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చించామని ఆయన గుర్తు చేశారు. ఈ అరుదైన వనరులను సురక్షితం చేసుకోవడం అనేది అత్యంత కీలకమైన విషయమని అన్నారు. ఇది ద్వైపాక్షికంగా అయినా, క్వాడ్ వేదిక ద్వారా అయినా లేదా ఒకే రకమైన ఆలోచనలు గల దేశాల విస్తృత కూటమి ద్వారా అయినా సరే, వీటిని సురక్షితం చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం మైనింగ్?, ప్రాసెసింగ్?లకే పరిమితం కాకుండా, రీసైక్లింగ్?కు కూడా విస్తరిస్తామని జైశంకర్ వెల్లడించారు. వీటిపై ఇరుదేశాలు పెట్టుబడులను కూడా పెంచుతాయని స్పష్టం చేశారు. "ఈ ఒప్పందం ఒక స్థిరమైన, వైవిధ్యభరితమైన సప్లై చైన్?లను బలోపేతం చేస్తుంది. అంతేకాదు ఫైనాన్సింగ్? (ఆర్థిక సాయం), వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాల విషయంలో పరస్పరం సహకరించుకోవడానికి మాకు సహాయపడుతుంది" అని జైశంకర్ పేర్కొన్నారు. ఢిల్లీ–వాషింగ్టన్ మధ్య క్రమంగా బలపడుతున్న భాగస్వామ్యానికి ఈ ఒప్పందమే ఒక నిదర్శనమని జైశంకర్ అన్నారు. "ప్రస్తుత ప్రపంచంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంగా మన మధ్య సహకారం ఎంత బలంగా ఉందో చాటిచెప్పడానికి ఇదొక స్పష్టమైన సంకేతం" అని పేర్కొన్నారు.

**ఇరుదేశాలకు లాభమే!**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, యూఎస్?కు భారతదేశం ఎంతో కీలకమైన భాగస్వామి అని అన్నారు. ఈ ఒప్పందం ఇరుదేశాల బంధానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. "గడచిన కొద్ది రోజులుగా ఇక్కడ పర్యటిస్తున్న నేను అమెరికా–భారత్? వ్యూహాత్మక కూటమి గురించి, అది అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమైనదో నిరంతరం చెబుతూనే ఉన్నాను. ఈ రోజు కుదిరిన ఒప్పందమే దానికి ప్రత్యక్ష నిదర్శనం" అని అన్నారు. భారత్?, అమెరికాలు తమ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలకు (ఇన్నోవేషన్ ఎకానమీ) అవసరమైన వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాలను, వాటి సరఫరా గొలుసులను సురక్షితం చేయడం ద్వారా సమాన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని రూబియో నొక్కి చెప్పారు.

**చైనా గుత్తాధిపత్యానికి చెక్?**

హై–టెక్? ఎలక్ట్రానిక్స్?, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీస్?, రక్షణ వ్యవస్థలు, ఈవీ తయారీలో ఈ వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. ప్రస్తుతం చైనా వీటి గ్లోబల్ ప్రాసెసింగ్ మార్కెట్లో ఏకచ్ఛాత్రాధిపత్యం చెలాయిస్తోంది. అందుకే చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి, సప్లై చైన్?లను వైవిధ్యపరచడానికి అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చారిత్రాత్మక డీల్?ను భారత్?–అమెరికాలు కుదుర్చుకున్నాయి.

# 90 కొత్త రైతుబజార్లు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు స్పష్టం చేశారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రూపొందించాలని, ప్రకృతిసేద్యం చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమీక్షలోని అందులోని ప్రధానాంశాలు..

**ఆక్వా విద్యుత్తు రాయితీకి రూ.1,100 కోట్లు**

ఆక్వాలో కొత్తగా 12,680 కనెక్షన్లకు విద్యుత్తు రాయితీ. దీనికి అదనంగా రూ.188 కోట్లు ఖర్చవుతుంది.

ఇప్పటికే 50వేల కనెక్షన్లకు విద్యుత్తు రాయితీ అమలవుతోంది. మొత్తంగా ప్రభుత్వం రూ.1,100 కోట్లు భరిస్తోంది.

రాష్ట్రంలో ఆక్వా సాగయ్యే 4లక్షల ఎకరాల్ని జోన్ పరిధిలోకి తేవాలి.

కొత్త రైతుబజార్లతో పాటు ఇప్పటికే ఉన్న రైతుబజార్లను ఆధునికీకరించి, డిజి యాప్‌ను విస్తృతం చేయాలి.

పంటల్ని నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా ఫార్మ్‌టుహోం విధానం అమలుచేయాలి.

రైతుబజార్లు, ప్రైవేటు మార్కెట్లలో ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేయాలి.

పశుదాణాతో పాటు సైలేజిని తక్కువ ధరకే అందుబాటులోకి తేవాలి.

రాయలసీమలో అరటికి కోల్డ్‌స్టోరేజి సౌకర్యం కల్పించాలి.

భూసార పరీక్షలు చేసి.. ఏ పంటకు అనువుగా ఉందో రైతుకు చెప్పండి

రాష్ట్రవ్యాప్తంగా పశువుల మేత పండించేలా చూడాలి.

భూసార పరీక్షలు చేసి.. ఏ పంటకు భూములు అనువుగా ఉన్నాయో రైతుకు చెప్పాలి.

పంటలకు సాగునీరు అందించడంపై దృష్టిపెట్టాలి.

తెగుళ్లు, చీడపీడల నియంత్రణ, పురుగుమందుల వినియోగం ఎంతమేర తగ్గిందో అంచనావేయాలి.

**రసాయన ఎరువుల లభ్యతపై యుద్ధ ప్రభావం**

రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సూక్ష్మపోషకాల వాడకం పెంచాలి.

రసాయన ఎరువుల లభ్యతపై యుద్ధ ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతిసేద్యం దిశగా రైతుల్ని ప్రోత్సహించాలి.

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, విద్యార్థులు క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

రైతు సాధికార సంస్థ ద్వారా కోత యంత్రాలు, పరికరాలు అందించేలా చూడాలి.

ఫార్మర్ యాప్ ద్వారా డ్రోన్లు, వ్యవసాయ యంత్రాల్ని అద్దెకు ఇచ్చే విధానం అందుబాటులోకి తేవాలి.

సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, గోదాములు, మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం.

ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసి.. చర్యలు తీసుకోవాలి

ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉండొచ్చు. రైతులు నష్టపోకుండా చూడాలి.

నీటికొరత ఉన్న ప్రాంతాల్లో పీఎండీఎస్, అర్ధచంద్రాకార కందకాల విధానంలో సేద్యం చేసేలా చూడాలి.

ప్రకృతి సేద్యానికి కేంద్ర సహకారం తీసుకోవాలి.

పంటలకు కనీస మద్దతు ధర అందేలా చూడాలి.

# తగ్గని భానుడి భగభగలు

## అత్యధికంగా ములుకుదురులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

## వడదెబ్బతో రాష్ట్రవ్యాప్తంగా 29 మంది మృతి



భానుడి భగభగలకు రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. మంగళవారం గుంటూరు జిల్లా ములుకుదురులో అత్యధికంగా 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 'పల్నాడు జిల్లా గురజాలలో 47.6, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 14 జిల్లాల పరిధిలోని 125 మండలాల్లో ఉష్ణోగ్రత 44 డిగ్రీలు దాటింది. బుధవారం 68 మండలాల్లో తీవ్ర వడగాలులు, 93 మండలాల్లో వడగాలులు, గురువారం 81 మండలాల్లో తీవ్ర, 203 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో బుధవారం చిత్తూరు జిల్లాలో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో చెదురుమదురుగా వానలు కురిసే అవకాశం ఉంది' అని పేర్కొంది. మరోవైపు వడదెబ్బ ప్రభావంతో మంగళవారం రాష్ట్రంలో మొత్తం 29 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో కొల్లి ఉదయలక్ష్మి(68), తాతకుంట్లకు చెందిన బాణాల రాములు (80), కృష్ణా జిల్లాలోని మల్లవల్లిలో శతాధిక వృద్ధురాలు ఈశ్వరమ్మ, వక్కలగడ్డకు చెందిన అడ్డాడ రవాంబ(90), చింతలమడకు చెందిన చిగురుపాటి నల్లమ్మ(67), గుంటూరు జిల్లాలో వరగానికి చెందిన కట్టా దయమ్మ(60), గల్లా వీరయ్య (85), పల్నాడు జిల్లాలో సత్తెనపల్లికి చెందిన చిల్లపల్లి రామారావు(55), అనకాపల్లి జిల్లాలో చెరువుగట్టుకు చెందిన ఆడారి అప్పలనర్సమ్మ(76), గుల్లిపల్లికి చెందిన డొప్ప శ్రీరామ్మూర్తి (46), విశాఖలోని మధురవాడలో జీవీఎంసీ క్లాప్ వాహనం డ్రైవర్ పరవాడ అప్పలరాజు(35), ఏలూరు జిల్లాలో చింతలపూడికి చెందిన తోట సీతామహాలక్ష్మి(37), అనంతసాగరానికి చెందిన ఈశం వెంకటేశ్వరరావు(75), పెదగొన్నూరుకు చెందిన గుబిలి శేషగిరిరావు(77), తేరగూడేనికి చెందిన పరిశే సుబ్బారావు(78), చెట్టున్నపాడుకు చెందిన వనమాల రామాంజనేయులు(37), ఏలూరుకు చెందిన ఆళ్ల మంగాయమ్మ(80), సుంకర లీలావతి(79), చక్రాయగూడేనికి చెందిన ఎర్ర వెంకటేశ్వరరావు(65), పశ్చిమగోదావరి జిల్లాలో సత్యవరానికి చెందిన ఖండవల్లి సువర్ణరాజు(72), కొయ్యేటిపాడుకి చెందిన ఉబ మహాలక్ష్మి(68), పొలమూరుకి చెందిన కొరవాటి పరదయ్య(70), సాపాటి నాగమణి(60) మృతి చెందారు. వీరితో పాటు విజయవాడలో ఒకరు, కృష్ణా జిల్లాలో నలుగురు కలిపి మొత్తం ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు మరణించారు. అలాగే కృష్ణా జిల్లాలో ఓ యాచకురాలు కూడా చనిపోయారు.

# పుష్కరాల భక్తులకు కెమికల్ స్నానాలా?

-మొదటిపేజీ తరువాయి

ఆ పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థజలాల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించి...అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. రాజమహేంద్రవరంలో రెండోరోజు పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన ఏపీ పేపర్‌మిల్లు వ్యర్థాలు కలిసే వెంకటనగరం, తూర్పులంక ప్రాంతాల్లో పర్యటించారు. వెంకటనగరం ఘాట్ నుంచి పడవలో గోదావరిలోని మడుగు వరకు వెళ్లి పరిశీలించారు. కెనాల్‌పై కాంక్రీట్ బెడ్ వేయాల్సినప్పటికీ విస్మరించినట్లు గుర్తించారు. అక్కడి నీటి నమూనాల్లో పీహెచ్ విలువ 7.56 ఉన్నట్లు అధికారులు చెప్పగా.. శుద్ధి చేస్తే ఆ స్థాయిలో ఎందుకు వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. మడుగులో నీటి నమూనాలను ఉపముఖ్యమంత్రి అక్కడికక్కడే పరీక్షలు చేయించారు. నీటి పీహెచ్ విలువ 7.04 ఉండడమే గాక అక్కడ దట్టంగా గుర్రపుడెక్క పేరుకుపోవడాన్ని గుర్తించారు. భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు వ్యర్థ జలాలన్నీ గట్టుదాటి నేరుగా గోదావరిలో కలుస్తాయని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.

**రూ.13 కోట్ల బకాయిలుంటే ఏం చేస్తున్నారు?**

ప్రభుత్వానికి పేపర్‌మిల్లు యాజమాన్యం రూ.13 కోట్ల పన్ను బకాయిపడితే ఏం చేస్తున్నారని కలెక్టర్ కీర్తి చేకూరిని పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు. న్యాయస్థానంలో వివాదముందని ఆమె చెప్పగా.. 'ఇటువంటి అంశాలు కలెక్టర్ల సమీక్షలో సీఎం దృష్టికి ఎందుకు తీసుకువెళ్లలేదు. ఏం చేయాలో డైరెక్షన్ తీసుకోవాలి కదా' అని ప్రశ్నించారు. ఇటువంటివారిని వదిలేస్తే జనాలకు కోపం రాదా? ఇవన్నీ క్యాబినెట్‌లో చెప్పాలి కదా? అని మంత్రి దుర్గేష్‌తో అన్నారు. ప్రో పరిశ్రమ అయితే.. ఇబ్బందులుంటే చెప్పాలే తప్ప.. ప్రైవేటుగా సెటిల్ చేసుకుంటే ఎలా (ఇక్కడున్నవారు కాదు) అని వ్యాఖ్యానించారు. 'మేము గ్లోబల్ స్టాండర్స్ పాటిస్తున్నామని సోమవారం నాటి సమావేశంలో చెప్పడంతోనే లోతుగా పరిశీలనకు వచ్చా. మాకు ఫలానా రాజకీయ నాయకులు తెలుసండీ అంటే... సో వాట్. అతనికి పలుకుబడి ఉంటే ఇలా చేసుకోవచ్చా? ప్రజలు తిరగబడినప్పుడు అంతా ఏం చేస్తారు' అని పవన్ ప్రశ్నించారు.

**ఎస్టీపీ పెట్టకుండా..**

రాజమహేంద్రవరంలో వ్యర్థజలాలు నేరుగా గోదావరిలో నల్లాఛానల్ ద్వారా విడిచిపెడుతున్నారని.. అక్కడ మురుగు శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) పెట్టకుండా, పక్కనే అందంగా పుష్కరాల ఘాట్‌ను తీర్చిదిద్ది మురుగంతా వదులుతున్నారని పవన్ అన్నారు. దీనివల్ల ఏం లాభమని పెదవి విరిచారు.

**నోటీసులు ఇచ్చే ధైర్యం లేదా?**

పేపరు మిల్లు వ్యర్థ జలాల నిర్వహణలో ఇన్ని ఉల్లంఘనలు ఉంటే ఎందుకు నోటీసులు ఇవ్వలేదని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఉపముఖ్యమంత్రి నిలదీశారు. 'ధైర్యం లేదా? మీకు బాధ్యత లేదా? మీ పిల్లలు ఇలాంటి నీటిలో స్నానం చేయగలరా' అని ప్రశ్నించారు. సమస్య తనతో చెబితే సీఎంతోనే, మంత్రిమండలిలోనో చర్చిస్తామని, పర్యావరణ ఉల్లంఘనలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.

**పుష్కరాల ప్రతిపాదనలన్నీ కాగితాలపైనే ఉన్నాయి**

గోదావరి పుష్కరాలకు సంబంధించి ఇప్పటివరకు ప్రతిపాదనలన్నీ కాగితాలపైనే ఉన్నాయని..సమయం సమీపించే కొద్దీ పనుల్లో నాణ్యత తగ్గే ప్రమాదముందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఆయన వివిధ శాఖల అధికారులతో పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షించారు. పుష్కరాలకు మరో 13 నెలలు ఉందని అధికారులు చెప్పగా.. వర్షాలు, తుపానులు, వరదల కాలం మినహాయిస్తే ఉన్నది 9 నెలలేనని ఆయన సమాధానమిచ్చారు. 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనాలున్న నేపథ్యంలో పూర్తి బాధ్యతతో పని చేయాలని, లేకపోతే తప్పు చేసినవారం అవుతామన్నారు.

# 'సర్'కు పార్టీలు సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

ఓట్లు కలిగి ఉంటే వాటిని తొలగించడమే లక్ష్యంగా 'సర్' చేపట్టామని చెప్పారు. సచివాలయంలో మంగళవారం వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివేక్‌యాదవ్ మాట్లాడుతూ, జూన్ 5 నుంచి 14 వరకూ సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తామని, జూన్ 15 నుంచి జులై 14 వరకూ బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి సర్వే చేపడతారన్నారు. కార్యక్రమంలో తెదేపా తరఫున పి.అశోక్‌బాబు, కోనేరు సురేష్, కె.రాజశేఖర్, జనసేన నుంచి ఇ.సాంబశివ ప్రతాప్, వైకాపా తరఫున పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, భాజపా నుంచి నుంచి నాగోతు రమేష్‌నాయుడు, వి.శ్రీనివాసరాజు, వెన్న హేమంత్, ఆప్ నుంచి డా.టి.సేవాకుమార్, ఎ.బాలాజీరెడ్డి, సీపీఎం నుంచి వై.వెంకటేశ్వరరావు, జె.జయరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేక్‌యాదవ్ చెప్పిన అంశాలవి...

**సర్ వల్ల పోలింగ్ పెరిగింది**

20 ఏళ్ల తర్వాత సర్ ప్రారంభమైందని, ఇదేదో కొత్తగా అమలుచేస్తున్నది కాదని భాజపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు పేర్కొన్నారు. 'శుద్ధి కారణంగానే సవరణ తర్వాత జరిగిన ఎన్నికల్లో పోలింగ్‌శాతం పెరిగింది. ఓటర్లు స్వేచ్ఛగా ఓటువేశారు. కొన్ని పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి' అని అన్నారు.

**పారదర్శకంగా చేపట్టాలి**

సర్‌ను పారదర్శకంగా చేపట్టాలని వైకాపా నాయకుడు పేర్ని నాని ఎన్నికల సంఘాన్ని కోరారు. కొన్ని రాష్ట్రాల్లో అర్హులకు అవకాశం దక్కలేదని చెప్పారు. 'బీఎల్‌ఓలకు ఇచ్చే ఫోన్ యాప్‌లో 2002 ఓటర్ల జాబితా ఉండాలి, దాన్ని ఓటర్లకు చూపే వెసులుబాటు కల్పించాలి. డూప్లికేట్ ఓట్లు లేకుండా చూడాలి. విదేశాల్లో ఉన్న భారతీయులకూ ఆన్‌లైన్‌లో మ్యాప్ చేసుకునే అవకాశం కల్పించాలి. బీఎల్‌ఓలు వెళ్లినప్పుడు ఓటర్లు అందుబాటులో లేకపోతే ఆన్‌లైన్ ద్వారా ఫాం సమర్పించే అవకాశం ఇవ్వాలి' అని ఆయన సమావేశం తర్వాత విలేకర్లకు తెలిపారు.

**సర్టిఫికెట్లు లేవని ఓట్లు రద్దుచేయొద్దు**

ఉదయం 7-10 గంటల మధ్య బీఎల్‌ఓలు ఇళ్లకు వెళ్లి పరిశీలన చేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు వై.వెంకటేశ్వరరావు కోరారు. 'పశ్చిమబెంగాల్, అస్సాంలో లక్షల ఓట్లు తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. ఏపీలో మైనారిటీలు, దళితులు, బడుగు, బలహీనవర్గాలు, నిరక్షరాస్యులు, అసంఘటితరంగ కార్మికులు, వ్యవసాయ కార్మికుల ఓట్లు అధికం. జనన, నివాస సర్టిఫికెట్లు లేవంటూ ఓట్లు రద్దుచేయొద్దు. 2002 ఓటరు జాబితాలను పార్టీలకు ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు.

**పలు అంశాలు ప్రస్తావించాం**

సర్‌పై కొన్ని అంశాలను సీఈఓ దృష్టికి తీసుకెళ్లినట్లు తెదేపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ అంశాలు..

డోర్ నంబరు వరుససంఖ్యలో ఓటర్ల జాబితా ఉండాలని ఈసీ ఆదేశించినా కిందిస్థాయిలో అమలుకావట్లేదు. దీన్ని సర్‌లో అమలుచేయాలి.

2002 ఓటరు జాబితాలను అన్ని పార్టీలకు ఇవ్వాలి.

2025 జనవరిలో ప్రచురించిన ఓటర్ల జాబితా, తర్వాత మారిన జాబితాలను ఇవ్వాలి.

గతంలో జీపీఆర్‌ఎస్ ఆధారంగా ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఇంటింటి సర్వే నివేదికల కాపీలనూ అందించాలి.

సర్ ప్రకారం ప్రచురించే ముసాయిదా ఓటర్ల జాబితాలో లేని పేర్లను ఎనెగ్జర్-సి ద్వారా ఆలస్యంగానైనా ఇచ్చేందుకు అనుమతించాలి.

**వివరాలిస్తే చాలు.. పత్రాలు అక్కర్లేదు**

మొత్తం 4.16 కోట్ల ఎన్యుమరేషన్ ఫారాలు (ఈఎఫ్) ముద్రిస్తున్నాం. వాటిని 46,397 మంది బీఎల్‌వోలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఇస్తారు. ష్ట్రజూం://జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లోనూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటర్ల జాబితాలో పేరున్నవారు ఈ ఫాంతో పాటు, 2002 నాటి జాబితాలో వారి లేదా వారి కుటుంబీకుల వివరాలు పొందుపరిచి ఇస్తే చాలు. ఇతరత్రా పత్రాలేవీ అక్కర్లేదు. పార్టీలు బూత్‌స్థాయి ఏజెంట్లను (బీఎల్‌ఏ) నియమించుకోవాలి. ఒక్కో బీఎల్‌ఏ రోజుకు గరిష్ఠంగా 50 ధ్రువీకరించిన ఫాంలను బీఎల్‌వోలకు సమర్పించొచ్చు. ఆన్‌లైన్‌లో ఫాంలు సమర్పించేందుకు త్వరలోనే వీలుకల్పిస్తాం.

నింపిన ఫాంలను ఓటర్లు జులై 14లోగా బీఎల్‌వోకు సమర్పించాలి. అలా ఇవ్వనివారి పేర్లు ముసాయిదా జాబితాలో ఉండవు. జులై 21న ముసాయిదా జాబితా విడుదల చేస్తాం. ఆ తర్వాత కూడా బీఎల్‌ఏలు రోజుకు 10వరకూ దరఖాస్తులు సమర్పించొచ్చు. జులై 21 నుంచి ఆగస్టు 20 వరకూ క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తాం. ఈ మధ్యలో కొత్తగా ఓటర్లగా చేరటానికి ఫాం-6లు సమర్పించొచ్చు. సెప్టెంబరు 22న తుది జాబితా ప్రచురిస్తాం.

ఎన్యుమరేషన్ ఫారాలు వెనక్కి ఇవ్వని ఓటర్లపై బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారు. తెలుసుకున్న కారణాలను పోలింగ్ కేంద్రంలోని నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తారు. సరైన విచారణ చేపట్టకుండా, సంబంధిత వ్యక్తికి నోటీసు ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించకుండా జాబితా నుంచి ఎవరి ఓట్లు తొలగించబోము. ఈఆర్‌వో నిర్ణయంపై అభ్యంతరముంటే 15 రోజుల్లోగా జిల్లా మేజిస్ట్రేట్‌కు, 30 రోజుల్లోగా సీఈఓకు అప్పీలు చేసుకోవచ్చు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు..
PEN SATTA Telugu Daily
బుధవారం 27 మే 2026

## సంపాదకీయం

# స్వరం మారుతున్నది!

ఏ రాజకీయ పక్షానికైనా -ఆత్మను పునరావిష్కరించుకునే వేదిక ఉండాలి. తెలుగుదేశం పార్టీకి ఆ వేదిక -'మహానాడు'. నలభైయేళ్ల క్రితం ఎన్టీఆర్ తెలుగు ఆత్మగౌరవ నినాదంతో ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు, ఏటా కార్యకర్తలు ఒకచోట గుమిగూడి తమ సిద్ధాంతాన్ని, సంకల్పాన్ని, నాయకత్వాన్ని పునఃసమీక్షించుకునే ప్రజాస్వామిక సంప్రదాయాన్ని నెలకొల్పారు. నేడు, రేపు జరగబోయే మహానాడు ఆ సుదీర్ఘ సంప్రదాయంలో మరో మైలురాయి. ఒక తరంనుంచి మరో తరానికి బాధ్యత మారుతున్న చారిత్రక సంధిక్షణం -ఈ మహానాడు ప్రత్యేకత! ఈసారి రూపం కొత్తది. భారీ సభా వేదికలు, వేలమంది గుమిగూడే సంప్రదాయ దృశ్యానికి బదులు.. డిజిటల్ సాంకేతికత ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో ఏకకాలంలో మహానాడు జరగనుంది. పార్టీ నిర్మాణాన్ని గ్రామస్థాయికి, బూత్‌స్థాయికి తీసుకెళ్లి, చివరి కార్యకర్త వరకూ నాయకత్వ సందేశాన్ని చేర్చాలన్న ఆధునిక ఆలోచనా విధానానికి ఇది ప్రతీక. సాంకేతికతను రాజకీయ సంస్థాగత బలంగా మలచగల తరం ఇప్పుడు పగ్గాలు చేపడుతోందన్న వాస్తవాన్ని చాటిచెప్పే నమూనా కూడా. కాని, రూపం మారినా మహానాడు స్ఫూర్తి అదే. తెలుగువారి ఆత్మగౌరవం, ప్రజా సంక్షేమం, అభివృద్ధి సంకల్పం -ఇవే పార్టీకి ఇప్పటికీ ఆత్మ. ఎన్టీఆర్ నాటిన విత్తనం, చంద్రబాబు మూడున్నర దశాబ్దాల నాయకత్వంలో మహావృక్షంగా ఎదిగింది. ఇప్పుడు ఆ వృక్షపు కొత్త చిగుళ్లు మహానాడు వేదికపై కనిపించబోతున్నాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న వేళ ఈ మహానాడు జరుగుతుండటం యాదృచ్ఛికం కాదు. ఇదొక సమీక్షా బిందువు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం మళ్లీ పట్టాలెక్కింది. పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామిక పునరుజ్జీవనం, ఉద్యోగ కల్పన, విద్యా నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన పునర్నిర్మాణ పనులపై మహానాడులో కీలక తీర్మానాలు చేయనున్నారు. వీటన్నింటి నేపథ్యంలో 'విజన్-2034'.. రాబోయే పదేళ్ల రాష్ట్ర అభివృద్ధి ముసాయిదా ఈ మహానాడు హృదయంగా నిలవబోతోంది.

ఇక్కడే ఒక సూక్ష్మమైన, లోతైన అర్థం దాగివుంది. 'విజన్-2034' అంటే వర్తమాన పాలననుదాటి, దశాబ్దపు భవిష్యత్తును ఊహించడం. ఆ భవిష్యత్తును రూపొందించి, దాన్ని కార్యరూపంలోకి తీసుకెళ్లగల నాయకత్వం ఎవరిదన్న ప్రశ్నకు మహానాడు సమాధానం ఇవ్వబోతోంది. దశాబ్దాల అనుభవం, యవ్వన శక్తి కలగలిసిన ఒక సమతుల్య నాయకత్వాన్ని పార్టీ ముందుకు తీసుకొస్తోంది. ఈ మహానాడుకు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ నేతృత్వం వహించడం -ఈ సందర్భాన్ని ప్రత్యేకంగా నిలబెట్టేదే! ఇదే -ఒకతరం మరో తరానికి బాధ్యతను అప్పగించే లాంఛనం. ఒకప్పుడు యువనేతగా రాజకీయ రంగంలో అడుగుపెట్టిన లోకేష్, నేడు మంత్రిగా, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో కేంద్రబిందువయ్యారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని ప్రతి మండలాన్ని ఆయన తన కాళ్లతో కొలిచారు. వేలాది కిలోమీటర్లు నడిచి ప్రజల కష్టాలను విన్నారు. అధికారంలోకి వచ్చి.. మంత్రిగా బాధ్యతలు చేపట్టాక విద్యారంగంలో సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణ ద్వారా పరిపాలనా సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నారు. మాటల్లో కాదు, చేతల్లో నాయకత్వాన్ని ప్రదర్శించే తత్వం లోకేష్‌ది. ఇప్పుడు మహానాడు వేదికపై 1,875 క్లస్టర్ ఇంఛార్జులతో ఆయన నేరుగా సమన్వయం చేయడం -క్షేత్రస్థాయి కార్యకర్తతో ఆయనకున్న అనుబంధం, పార్టీ యంత్రాంగంపై ఆయనకున్న పట్టు సుస్పష్టం. ఒక నాయకుడు పార్టీని ఆపాదమస్తకం తెలుసుకున్నప్పుడే, దాన్ని భవిష్యత్తువైపు నడిపించగలడు. ఆ సన్నద్ధతను లోకేష్ ఈ మహానాడు ద్వారా ప్రదర్శించబోతున్నారు.

రాజకీయాల్లో నాయకత్వ మార్పు సహజ ప్రక్రియ. ఎన్టీఆర్ ఒక యుగాన్ని సృష్టించారు. చంద్రబాబు ఆ యుగానికి ఆధునిక రూపమిచ్చి, ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక, పారిశ్రామిక చిత్రపటంపై నిలబెట్టారు. ఇప్పుడు ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత తదుపరి తరంపై పడుతోంది. ఇది ఒక ఆకస్మిక మార్పు కాదు -క్రమంగా, పద్ధతిగా, పార్టీ ఆమోదంతో జరుగుతున్న సహజ సంక్రమణం. ఈ సంక్రమణంలో మహానాడు కీలక ఘట్టం. ప్రతి పెద్ద మార్పునకూ ఒక సన్నాహక వేదిక ఉంటుంది. కార్యకర్తల మనోభావాలను, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను, పార్టీ సంకల్పాన్ని ఒకే తాటిపైకి తెచ్చే వేదిక అది. మహానాడు--2026 సరిగ్గా ఆ పనినే చేయబోతోంది. భవిష్యత్ నాయకత్వం పగ్గాలు పూర్తిగా చేపట్టడానికి ముందు, పార్టీ యావత్తు ఆ నాయకత్వం వెనుక నిలబడే ప్రక్రియ ఇక్కడ మొదలవుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఈ తరం నాయకత్వానికి తొలి అగ్నిపరీక్ష. మహానాడు ద్వారా క్షేత్రస్థాయిలో కార్యకర్తను సన్నద్ధం చేయడం, పార్టీ యంత్రాంగాన్ని పునరుత్తేజితం చేయడం.. ఇవన్నీ కేవలం ఎన్నికల వ్యూహం కాదు. దీర్ఘకాలిక లక్ష్యానికి వేస్తున్న పునాదులు. ఆ లక్ష్యమేమిటో పార్టీ శ్రేణులకు, రాష్ట్ర ప్రజలకు అర్థం కాకుండా లేదు. మహానాడు ముగిసేసరికి తెలుగుదేశం పార్టీ ఒక కొత్త శక్తితో, కొత్త దిశతో బయటపడుతుంది. రెండేళ్ల పాలనా ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, 'విజన్ 2034' ద్వారా దశాబ్దపు అభివృద్ధి రూపురేఖలను ఆవిష్కరించడం, స్థానిక సంస్థల ఎన్నికలకు యంత్రాంగాన్ని సిద్ధం చేయడం -ఈ మూడింటినీ ఏకకాలంలో సాధించే వ్యూహాత్మక వేదిక ఇది.

అన్నింటికీమించి, ఈ మహానాడు ఒక సందేశాన్నిస్తోంది. తెలుగుదేశం పార్టీ తన భవిష్యత్తును స్పష్టంగా చూస్తోంది. అనుభవజ్ఞులైన నాయకత్వ మార్గదర్శకత్వంలో, యువ నాయకత్వం పగ్గాలు చేపట్టే దిశగా పార్టీ సన్నద్ధమవుతోంది. చరిత్రలో ప్రతి గొప్ప నాయకత్వ మార్పూ ఇలాంటి ఒక వేదిక మీదే తొలి అడుగు వేసింది. పార్టీ కేంద్ర కార్యాలయం సాక్షిగా జరగబోతున్న ఈ మహానాడు -ఆ తొలి అడుగుగా చరిత్రలో నిలిచిపోవచ్చు!

కార్యకర్తలో కొత్త ఉత్సాహం, నాయకత్వంలో కొత్త శక్తి, పార్టీలో కొత్త దిశ -ఈ మూడింటి సంగమమే మహానాడు-2026. తెలుగు ప్రజల ఆకాంక్షలను మోసుకొస్తూ, ఒక తరం బాధ్యతను మరో తరం భుజాన మోసే ఈ ఘట్టం, రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మలుపుగా నిలిచిపోవడం ఖాయం. రేపు తెరలేచేది కేవలం మరో మహానాడు కాదు -అది కొత్త నాయకత్వ అధ్యాయపు తొలి పుట!

## జీవన మార్గం



# ప్రశాంతత కాదు.. అర్థమే నిజమైన గమ్యం

ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి వరకూ ఒకటే హడావుడి. పనుల ఒత్తిడి, బాధ్యతల భారం, తీరని కోరికలు. ఈ పరుగులో అలసిన మనిషి కల ఒక్కటే.. 'ఏ చీకూచింతాలేని నెమ్మదైన జీవితం'. ఒత్తిడే లేకపోతే అదే స్వర్గం అనుకుంటాం. కానీ ఈ ఆలోచనే మూలంగా తప్పేమో అంటారు ప్రఖ్యాత మనస్తత్వవేత్త విక్టర్ ఫ్రాంకిల్. 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' గ్రంథంలోని ఆయన మాట మన దృక్పథాన్నే తలకిందులు చేస్తుంది. 'మనిషికి అవసరం ఒత్తిడిలేని స్థితి కాదు; తను నమ్మిన ఒక గొప్ప లక్ష్యం కోసం నిరంతరం పోరాడటం'. ఈ మాటల వెనుక రక్తమాంసాల అనుభవముంది. 1905లో వియన్నాలో పుట్టిన ఫ్రాంకిల్ న్యూరాలజిస్ట్, సైకియాట్రిస్ట్. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో నాజీల నిర్బంధ శిబిరాల్లో ఆయన అక్షరాలా నరకాన్ని చవిచూశారు. కళ్లముందే కుటుంబ సభ్యులు ప్రాణాలు కోల్పోతున్నా, మరణం వెన్నాడుతున్నా ఆయన బతికి బట్టకట్టారు. ఆ చీకటి రోజుల్లో ఆయన కనుగొన్న సత్యం -శారీరక బలం ఉన్నవాళ్లు కాదు, 'ఇంకా బతకడానికి ఒక కారణం' ఉన్నవాళ్లే చివరివరకూ నిలబడ్డారని. ఆ అనుభవం నుంచే 'లోగోథెరపీ' పుట్టింది. దాని సారాంశం ఒక్కటే -జీవితంలో అర్థాన్ని వెతుక్కోవడమే మనిషి మూల ప్రేరణ.

ఒత్తిడిని మనం వెంటనే చెడుగా ముద్రవేస్తాం. కానీ ఫ్రాంకిల్ దాన్ని రెండుగా విడదీస్తారు. మొదటిది -అర్థంలేని వెట్టిచాకిరి మోసే అలసట; ఇది మనిషిని కుంగదీస్తుంది. రెండోది -ఒక ఆశయం కోసం పడే తపన; ఇది లోపలినుంచి దృఢపరుస్తుంది. 'బతకడానికి ఒక బలమైన కారణం ఉన్నవాడు ఎలాంటి కష్టాన్నైనా భరించగలడు' అన్న నీషే మాటను ఆయన గుర్తుచేస్తారు. అంటే బాధను తొలగించడం కాదు -దానికి ఒక అర్థాన్ని కనుగొనడమే అసలు మందు. ఈ ఆలోచన డిజిటల్ యుగంలో మరింత ప్రాసంగికం. చేతిలో ఫోన్, వేలికొసన ప్రపంచం, కావాల్సినవన్నీ క్షణాల్లో. అయినా మనసులో ఎక్కడో వెలితి. ఎందుకంటే మనం వెతుకుతున్నది సౌకర్యాన్ని, సార్థకతను కాదు. అన్నీ ఉన్నా అర్థం లేని జీవితం విసుగును, శూన్యతను మిగుల్చుతుంది. అదే ఒక బాధ్యతను మోస్తున్నప్పుడో, కొత్త కళ నేర్చుకుంటున్నప్పుడో, ఇతరులకు చేయూతనిస్తున్నప్పుడో కలిగే ఒత్తిడి మనల్ని చైతన్యవంతంగా ఉంచుతుంది.

దీనికి నేటి వాస్తవాలూ బలమిస్తున్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్-2025' ప్రకారం, 2030 నాటికి ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాల్లో దాదాపు 39 శాతం మారనున్నాయి. అంటే నిన్నటి నైపుణ్యాలు రేపటికి సరిపోవు. ఇలాంటి వేగంగా మారే కాలంలో 'సవాళ్లే లేని జీవితం కావాలి' అనుకోవడం భ్రమ; 'ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనే సత్తా కావాలి' అని ఆశించడమే తెలివి.

అందుకే మూడింటిని అలవరచుకోండి. ఒకటి -గమ్యం ఎంచుకోండి. మీ సుఖం కోసమే కాకుండా కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే పనిని బాధ్యతగా భుజాన వేసుకోండి; అదే రోజూ మిమ్మల్ని పడకనుంచి లేపుతుంది. రెండు -కష్టాన్ని గురువుగా చూడండి. ఏ పని కష్టంగా ఉన్నా, అది మిమ్మల్ని శపించడం కాదు. ఓర్పు, క్రమశిక్షణ నేర్పుతోందని గ్రహించండి. మూడు విశ్రాంతిని గమ్యం చేయకండి. విశ్రాంతి అవసరమే, కానీ అది తర్వాతి పోరాటానికి ఇంధనంలా ఉండాలే తప్ప జీవిత పరమావధి కాకూడదు.

ఫ్రాంకిల్ సందేశం ఒక్కటే -మనిషి సుఖాన్ని అనుభవించడానికి కాదు, తన ఉనికికి అర్థాన్ని వెతుక్కోవడానికి పుట్టాడు. ఆ అన్వేషణలో ఎదురయ్యే ప్రతి సవాలూ మనల్ని మరింత పరిణతి చెందిన మనిషిగా మలుస్తుంది. కాబట్టి ఒత్తిడిని చూసి వెనకడుగు వేయకండి. ఒకవేళ అది మీరు సరైన దారిలో నడుస్తున్నారనడానికి సంకేతం కావచ్చు. ప్రశాంతత చివరి గమ్యం కాదు -అర్థమే అసలైన మజిలీ.

# హర్మూజ్.. ముడి వీడేనా!?

'యుద్ధం ఆగింది' అన్న మాట ఇంకా నోటినుంచి జారకముందే, దక్షిణ ఇరాన్ గడ్డపై మళ్లీ అమెరికా క్షిపణులు విరుచుకుపడ్డాయి! క్షిపణి స్థావరాలు, హర్మూజ్ సమీపాన మందుపాతరల పడవలే లక్ష్యం. ఒకవైపు 'ఒప్పందం చేతికందింది' అంటూ వాషింగ్టన్ ఊదరగొడుతుంటే, 'అంత తొందరేమీ లేదు' అంటూ టెహ్రాన్ ఖరాఖండిగా కొట్టిపారేస్తోంది. బందర్ అబ్బాస్‌ను దద్దరిల్లజేసిన పేలుళ్లు .. కాల్పుల విరమణ అనేది ఉత్త కాగితపు పులి అని నగ్నంగా నిరూపించాయి. ఆయుధాలు మౌనంగా ఉన్నాయంటే శాంతి కాదు, మరో పిడుగుకు ముందటి నిశ్శబ్దం మాత్రమే. మధ్యప్రాచ్యం నిప్పుకొలిమి అంచున బిక్కుబిక్కుమంటోంది!

కాల్పుల విరమణ నీడలో అనిశ్చితి పొంచివుంది. యుద్ధం ఆగిందని ప్రకటించిన చోటే మళ్లీ క్షిపణులు ప్రయోగమవుతున్నాయి. శాంతి ఒప్పందానికి మరికొన్ని రోజులే మిగిలాయని దౌత్యవేత్తలు అంటున్న వేళలోనే, దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి స్థావరాలపై, సముద్రంలో మందుపాతరలు అమర్చేందుకు ప్రయత్నిస్తున్న పడవలపై అమెరికా సైన్యం తాజాగా దాడులు చేసింది. ఆత్మరక్షణ కోసమేనని అమెరికా సెంట్రల్ కమాండ్ సమర్థించుకున్నా, కాల్పుల విరమణ అమల్లో ఉన్న సమయంలో హర్మూజ్ జలసంధికి సమీపాన ఉన్న బందర్ అబ్బాస్ నౌకాదళ కేంద్రం పరిసరాల్లో పేలుళ్లు మోగడం ఈ 'శాంతి' ఎంత పెళుసుగా ఉందో చాటిచెబుతోంది. ఏప్రిల్ 8నుంచి అమల్లోవున్న కాల్పుల విరమణ నిజానికి యుద్ధానికి ముగింపు కాదు. అది రెండు ప్రత్యర్థుల మధ్య నిరంతరం టిక్‌టిక్‌మంటున్న ఒక తాత్కాలిక విరామం మాత్రమే. ఒకవైపు ఒప్పందం దగ్గరగా ఉందని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో చెబుతుంటే, మరోవైపు ముసాయిదాలోని పదజాలంపై ఇంకా విస్తృత చర్చలు జరగాల్సి ఉందని, తక్షణమే ఒప్పందం కుదిరే అవకాశం లేదని ఇరాన్ స్పష్టం చేస్తోంది. 'మంచి ఒప్పందం కుదురుతుంది, లేదంటే అసలు ఒప్పందమే ఉండదు' అన్న అమెరికా అధ్యక్షుడి హెచ్చరిక, 'తొందరపడొద్దు' అన్న ఆయన ఆదేశం -ఈ రెండూ ఒకే నోటినుంచి వెలువడుతున్నాయి. యుద్ధభూమిలో మౌనం, చర్చల బల్లవద్ద ఉద్రిక్తత, ప్రకటనల్లో పరస్పర విరుద్ధత.. ఈ మూడింటి మధ్య మధ్యప్రాచ్యం ఊపిరి బిగబట్టి నిల్చుంది. ఫిబ్రవరి చివరలో మొదలైన ఈ ఘర్షణ నేటికీ పూర్తి ముగింపునకు రాకపోవడం, 'ఆగింది' అన్న యుద్ధం ఏ క్షణానైనా తిరిగి భగ్గుమనే ప్రమాదం ఉండటం.. ఇవే ప్రస్తుత పరిస్థితి ఆందోళనకర వాస్తవాలు.

ఈ సంక్షోభం ఇంత మొండిగా సాగడం వెనుక లోతైన నిర్మాణాత్మక కారణాలున్నాయి. మొదటిది హర్మూజ్ జలసంధి. ప్రపంచ చమురు రవాణాలో ఐదోవంతు ఈ ఇరుకైన నీటిదారి గుండానే సాగుతుంది. దాన్ని ఇరాన్ మూసివేయడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు ఎగబాకి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేశాయి. ఇప్పుడు ఈ జలసంధిలోని మందుపాతరలను తొలగించి, యుద్ధానికి ముందున్న స్థితికి నౌకాయానాన్ని తిరిగి తీసుకురావడమే ఒప్పందపు కీలక అంశంగా మారింది. రెండోది -అణు ప్రశ్న. యుద్ధం ప్రారంభమయ్యే నాటికి ఇరాన్‌వద్ద 60 శాతం శుద్ధి స్థాయికి చేరిన దాదాపు 440 కిలోల యురేనియం ఉందని అంచనా.



మరికొంత శుద్ధి చేస్తే అది అణ్వాయుధ స్థాయికి చేరుతుంది. ఈ నిల్వను తక్షణమే అమెరికాకు అప్పగించాలి, లేదా అక్కడికక్కడే నాశనం చేయాలన్న డిమాండ్ ఇరాన్‌కు మింగుడుపడని అంశం. మూడోది -విశ్వాస రాహిత్యం. యుద్ధం తొలి రోజే ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడిన ఇరాన్ సుప్రీం నాయకుడు అజ్ఞాతంలో ఉండటంవల్ల నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ మందగించిందని, అదే చర్చల జాప్యానికి ఒక కారణమని అమెరికా నిఘా వర్గాల అంచనా. పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో సాగుతున్న ఈ చర్చల్లో హర్మూజ్ నౌకాయాన స్వేచ్ఛ, ఇరాన్ అణు క్షిపణి కార్యక్రమం, ఆంక్షలు, పునర్నిర్మాణం, దీర్ఘకాలిక శాంతివంటి అంశాలు ఎజెండాలో ఉన్నాయి. ఈ ముడులన్నింటినీ ఏకకాలంలో విప్పడం దుర్లభం కాబట్టే, దౌత్యం ఒక అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనక్కి జారుతోంది. తాజాగా ఇరుపక్షాలు 60 రోజులపాటు కాల్పుల విరమణను పొడిగించే ఒక అవగాహనా పత్రం (ఎంఓయూ) చట్రాన్ని రూపొందించుకున్నాయని, దాని ప్రకారం హర్మూజ్‌ను దశలవారీగా తెరుస్తారని సమాచారం. ఈ ముసాయిదా ప్రకారం తొలి దశలో అమెరికా స్తంభింపజేసిన 12 బిలియన్ డాలర్ల ఇరాన్ నిధులను విడుదల చేస్తుంది. జలసంధిలో మందుపాతరల తొలగింపు మొదలవుతుంది. నౌకాదళ దిగ్బంధం ఎత్తివేయబడుతుంది. అయితే ఈ చట్రంపై ఇంకా సంతకాలు పడకపోవడం, దాని కట్టుబాటు స్వభావంపై స్పష్టత లేకపోవడం.. ఈ ఒప్పందం ఎంత సున్నితమైన దారంపై వేలాడుతోందో తెలియజేస్తున్నాయి.

మరి ఈ పరిణామాల గమనమెటు? మూడు దారులు కనిపిస్తున్నాయి. మొదటిది -పెళుసైనదైనా ఒక శాంతి. ఇరుపక్షాలూ ఆర్థిక, వ్యూహాత్మక ఒత్తిళ్ల కారణంగా ముసాయిదాపై సంతకం చేసి, దశలవారీగా హర్మూజ్ తెరిచి, అణు చర్చలకు మార్గం వేయడం. ఇది జరిగితే చమురు ధరలు స్థిరపడి, ప్రపంచ వాణిజ్యం ఊపిరి పీల్చుకుంటుంది. రెండోది -తిరిగి యుద్ధం. ముసాయిదా భాషపై ఏకాభిప్రాయం కుదరకపోతే, లేదా బందర్ అబ్బాస్ తరహా దాడులు మరికొన్ని జరిగితే, పెళుసైన విరామం పగిలి ఘర్షణ మళ్లీ రాజుకునే ప్రమాదం ఉంది. మూడోది -'యుద్ధమూ కాదు, శాంతీ కాదు' అన్న సుదీర్ఘ అనిశ్చిత స్థితి. కాల్పుల విరమణ పొడిగింపులు, దిగ్బంధం, దాడుల చక్రం, ముగియని చర్చలు.. ఈ మూడింటి మధ్య ప్రాంతం దీర్ఘకాలం కొట్టుమిట్టాడే అవకాశమూ ఉంది. ఈ మూడింటిలో ఏది వాస్తవ రూపం దాల్చుతుందన్నది అగ్రరాజ్యాల నాయకత్వ ఇంగితంపై, మధ్యవర్తుల నేర్పుపై, ఇరాన్ అంతర్గత నిర్ణయ ప్రక్రియ వేగంపై ఆధారపడి ఉంది. ఈ సంక్షోభం కేవలం రెండు దేశాల వ్యవహారం కాదు. హర్మూజ్ గుండా చమురు దిగుమతి చేసుకునే భారత్ సహా ఆసియా దేశాల ఆర్థిక ప్రయోజనాలు దీనితో నేరుగా ముడిపడి ఉన్నాయి. రుబియో భారత పర్యటనలో ఉండగానే ఈ ప్రకటనలు రావడం ఆ ముడి ఎంత బలమైందో గుర్తుచేస్తోంది. చివరగా, యుద్ధాన్ని ఆపడం సులభం కావచ్చు; కానీ శాంతిని నిలబెట్టడం దానికంటే వెయ్యిరెట్లు కష్టం. ఆయుధాల మౌనం నిజమైన శాంతి కాదు. అది శాంతికి ఇచ్చిన ఒక అవకాశం మాత్రమే. ఆ అవకాశాన్ని ఇరుపక్షాలూ సద్వినియోగం చేసుకుంటాయా? లేక మరో రక్తపాతానికి తెర తీస్తాయా? అన్నదే ఇప్పుడు ప్రపంచం ఎదురుచూస్తున్న ప్రశ్న. హర్మూజ్ ముడి విడితే మధ్యప్రాచ్యం ఊపిరి పీల్చుకుంటుంది. బిగుసుకుపోతే మాత్రం ఆ ఉద్రిక్తత మొత్తం ప్రపంచపు మెడకు చుట్టుకుంటుంది!! ■



సమయాన్ని లెక్కిస్తూనే ఉండాలి. ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావిస్తూనే ఉండాలి. వృథా గడిపిన ప్రతి క్షణం తిరిగి రాదని గుర్తిస్తూనే ఉండాలి. ఇవన్నీ ఒకెత్తు.. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం మరో ఎత్తు. ఎంత తెలిసినా.. ఎంత అర్థమైనా.. చేతిలో ఉన్న క్షణాన్ని పట్టుకోనంతవరకూ అవన్నీ వట్టి మాటలే. గడియారం ముళ్లు ఆగవు.. మన కోసం వేచి చూడవు. నిన్నటిని తలచుకుంటూ, రేపటిని ఊహిస్తూ కూర్చుంటే.. చేతిలోని ఈ క్షణం కూడా జారిపోతుంది. సమయాన్ని గెలిచిన వాడే జీవితాన్ని గెలుస్తాడు.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# పక్షులు కాదు.. పండ్లే!



ఆకాశం నుంచి హెలికాప్టర్లు దిగుతున్నాయా అని కళ్లు నులుముకుంటారు -కానీ అవి హోలాంగ్ చెట్టు పండ్లు! ఆగ్నేయాసియా అడవుల్లో 60 మీటర్ల ఎత్తుకు ఎదిగే ఈ మహావృక్షం తన విత్తనాలను రెండు రెక్కల పండ్ల రూపంలో గాల్లోకి వదులుతుంది. కింద పడకుండా ప్రొపెల్లర్‌లా గిర్రున తిరుగుతూ, దూరంగా సారవంతమైన నేలపై వాలి కొత్త మొలకకు సురక్షిత చోటు వెతుక్కోవడమే వాటి ఎత్తుగడ! కోట్లాది సంవత్సరాల పరిణామం తీర్చిదిద్దిన ఈ 'డ్రోన్ల దండు' ఎండాకాలంలో నింగినుంచి జాలువారే దృశ్యం కనువిందు. మన అస్సాం రాష్ట్ర వృక్షం కూడా ఇదే. హెలికాప్టర్ పండ్లను చూడాలంటే అక్కడికే వెళ్లాలి!

# అదరహో ఆర్సీబీ.. వరుసగా రెండోసారి ఫైనల్లోకి

**అదరహో ఆర్సీబీ.. వరుసగా రెండోసారి ఫైనల్లోకి**

**92 రన్స్ తేడాతో గుజరాత్‌పై ఘన విజయం**

**చెలరేగిన కెప్టెన్ పాటిదార్, బౌలర్లు**



ధర్మశాల దద్దరిల్లింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కురిపించిన పరుగుల వర్షంతో స్టేడియం తడిసిముద్దయింది. ఆ జట్టు కెప్టెన్ రజత్ పాటిదార్ (33 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్సర్లతో 93 నాటౌట్) సృష్టించిన విధ్వంసానికి గుజరాత్ టైటాన్స్ తల్లడిల్లింది. లీగ్ దశలో టాప్ లేపిన ఆర్సీబీ ప్లేఆఫ్స్‌లో మరింత నాటుకొట్టుడు ఆటతో అదరగొట్టింది. ఈ దశలో అత్యధిక స్కోరుతో చరిత్ర సృష్టించినబెంగళూరు ఆపై బంతితోనూ చెలరేగింది. క్వాలిఫయర్-1లో టైటాన్స్‌ను చిత్తు చేసి దర్జాగా ఫైనల్ చేరుకుంది.

ధర్మశాల: ఐపీఎల్‌లో వరుసగా రెండోసారి కప్పు నెగ్గేందుకు ఆర్సీబీ అడుగు దూరంలో నిలిచింది.మంగళవారం జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో 92 రన్స్ తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తు చేసి టైటిల్ ఫైట్‌కు దూసుకెళ్లింది. ఈహై స్కోరింగ్ పోరులో తొలుత ఆర్సీబీ 20 ఓవర్లలో 254/5 స్కోరు చేసింది. పాటిదార్‌కు తోడు విరాట్ కోహ్లీ (25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 43), కృనాల్ పాండ్యా (28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 43) రాణించారు. అనంతరం జీటీ 19.3 ఓవర్లలో 162 రన్స్‌కే కుప్పకూలి చిత్తుగా ఓడిపోయింది. రాహుల్ తెవాటియా (68),జోస్ బట్లర్ (29) టాప్ స్కోరర్లు. జాకబ్ డఫీ మూడు, రసిఖ్ దార్, భువీ, కృనాల్ రెండేసి వికెట్లతోదెబ్బకొట్టారు. పాటిదార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ అవార్డు లభించింది. ఈ మ్యాచ్‌లో ఓడిన గుజరాత్ ఫైనల్ చేరేందుకు మరో చాన్స్ ఉంది. బుధవారం సన్‌రైజర్స్-రాజస్థాన్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్‌లో నెగ్గే జట్టుతో శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2లో తలపడనుంది.

**గుజరాత్ ధమాల్..**

బ్యాటర్లు విజృంభించిన పిచ్‌పై బౌలర్లూ సత్తా చాటడంతో ఆర్సీబీ విజయం తేలికైంది. భారీ ఛేదనలో గుజరాత్ ఆరంభంలోనే తడబడింది. ఫామ్‌లో ఉన్న టాప్-3 బ్యాటర్లను పవర్ ప్లేలోనే కోల్పోయిన జీటీ ఏ దశలోనూ ప్రత్యర్థికి పోటీ ఇవ్వలేకపోయింది. జాకబ్ డఫీ వేసిన మూడో ఓవర్లో ఓపెనర్ సుదర్శన్ (14)ను దురదృష్టం వెంటాడించింది. మూడో బంతిని పాయింట్ దిశగా ఆడిన తర్వాత అతని చేతుల్లోంచి బ్యాట్ జారిపోయి వికెట్ల మీద పడటంతో హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. కొత్త బాల్‌తో అద్భుతంగా బౌలింగ్ చేసిన భువనేశ్వర్.. కెప్టెన్ గిల్ (2)ను క్లీన్ బౌల్డ్ చేయడంతో జీటీ 27/2తో ఇబ్బందుల్లో పడింది. తన బౌలింగ్‌లో వరుసగా 4,6,4 కొట్టిన బట్లర్‌ను తర్వాలి బాల్‌కే లెగ్ కట్టర్‌తో ఔట్ చేసిన హేజిల్‌వుడ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆరో ఓవర్లో నిశాంత్ సింధు (5)ను అద్భుతమైన రిటర్న్ క్యాచ్‌తో ఔట్ చేసిన రసిఖ్ దార్ వెంటనే కోహ్లీ క్యాచ్‌తో జేసన్ హోల్డర్ (0)నూ పెవిలియన్ చేర్చడంతో జీటీ 51/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. సుందర్ (8), రషీద్ ఖాన్ (8) ను డఫీ ఔట్ చేయగా.. రబాడ (9) కూడా నిరాశపరచడంతో గుజరాత్ వందలోపే ఆలౌటయ్యే లా కనిపించింది. కానీ, ఓ ఏండ్‌లో సిరాజ్ (5)ను నిలబెట్టి పోరాడిన ఇంపాక్ట్ ప్లేయర్ రాహుల్ తెవాటియా అర్ధ శతకం పూర్తి చేసుకోవడంతో పాటు స్కోరు 150 దాటించి ఓటమి అంతరాన్ని తగ్గించాడు.

**పాటిదార్ ఫటాఫట్**

కెప్టెన్ రజత్ పాటిదార్ ముందుండి నడిపించడంతో ఆర్సీబీ భారీ స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆ టీమ్ ఆరంభం నుంచే పవర్ హిట్టింగ్‌తో అదరగొట్టింది. సిరాజ్ తొలి ఓవర్లోనే మూడు ఫోర్లు కొట్టిన ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్ (19).. రబాడ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి వెంటనే ఔటయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన దేవదత్ పడిక్కల్ (30) తోడుగా కింగ్ కోహ్లీ జట్టుకు బలమైన పునాది వేశాడు. సిరాజ్ బౌలింగ్‌లో స్టైలిష్ లాఫ్టెడ్ షాట్‌తో కోహ్లీ ఫోర్ల ఖాతా తెరవగా.. రబాడ వేసిన నాలుగో ఓవర్లో పడిక్కల్ హ్యాట్రిక్ ఫోర్లు బాది స్కోరు 50 దాటించాడు. రబాడ బౌలింగ్‌లో కోహ్లీ 4,4,6 కొట్టడంతో పవర్‌ప్లేలోనే 76 రన్స్ వచ్చాయి. ఫీల్డింగ్ మారిన తర్వాత టైటాన్స్ బౌలింగ్ మెరుగైంది. పేసర్ హోల్డర్, స్పిన్నర్ రషీద్ వరుసగా నాలుగు ఓవర్లు కట్టడి చేశారు. ఈ క్రమంలో రెండు బంతుల తేడాతో కోహ్లీ, పడిక్కల్‌ను ఔట్ చేసిన హోల్డర్ ఆర్సీబీ స్పీడుకు బ్రేకులు వేశాడు.

# సింధు శుభారంభం



సింగపూర్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి శుభారంభం చేశారు. సింగపూర్ : సింగపూర్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు 21-17, 21-18తో వరుస గేమ్స్‌లో ఇండోనేషియా స్టార్, ప్రపంచ 6వ ర్యాంకర్ పుత్రి కుసుమ వర్దానిని ఓడించింది. గతేడాది వరల్డ్ చాంపియన్‌షిప్, సుదిర్మన్ కప్‌లో వర్దాని చేతిలో ఎదురైన పరాజయాలకు ప్రతీకారం తీర్చుకుంది.

కానీ, మరో మ్యాచ్‌లో ఉన్నతి హుడా 14-21, 10-21తో 8వ సీడ్ మోకా మియాజాకి (జపాన్) చేతిలో పరాజయం పాలైంది. పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి 21-11, 14-21, 12-21 విక్టర్ అక్సెల్సెన్ (డెన్మార్క్)చేతిలో ఓడిపోయాడు. డబుల్స్‌లో ప్రపంచ 4వ ర్యాంకర్ సాత్విక్-చిరాగ్ 26-28, 21-15, 21-13 తేడాతోమలేషియాకు చెందిన చెన్ జీ యి-ప్రెస్లీ స్మిత్ జోడీపై చెమటోడ్చి గెలిచింది.

# షాహిది సారథ్యంలో.. భారత్‌తో టెస్టు, వన్డే సిరీస్‌కు అఫ్గాన్



న్యూఢిల్లీ : భారత్‌తో ఏకైక టెస్టు, మూడు వన్డేల సిరీస్ కోసం మంగళవారం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు రెండు వేర్వేరు జట్లను ప్రకటించింది. రెండు ఫార్మాట్లలో అఫ్గాన్ జట్టుకు హష్మతుల్లా షాహిది సారథ్యం వహించనున్నాడు. న్యూ చండీగఢ్ వేదికగా వచ్చే నెల 6 నుంచి మొదలయ్యే టెస్టు కోసం అఫ్గన్ జట్టు రహమత్‌షా, రహ్మనుల్లా గుర్బాజ్, అజ్మతుల్లా ఒమర్జాయ్ లాంటి అనుభవజ్ఞులతో కనిపిస్తున్నది. వీరికి తోడు వికెట్ కీపర్లు అఫ్సర్ జజాయ్, ఇక్రామ్, షరాఫుద్దీన్ అషఫ్,?ర క్వాయిస్ అహ్మద్ సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు. మరోవైపు వన్డే జట్టులో రషీద్‌ఖాన్, రహ్మనుల్లా గుర్బాజ్, ఇబ్రహిం జద్రాన్ బరిలోకి దిగనున్నారు.



**నేహా శెట్టి యొక్క అద్భుతమైన కొత్త లుక్ హృదయాలను దోచింది**

# కమ్‌బ్యాక్ కాదు గేమ్ ఛేంజర్... మిరాయ్ సీక్వెల్‌లో సర్ప్రైజ్ రోల్!



టాలీవుడ్ యంగ్ హీరో తేజా సజ్జా, డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లో వచ్చిన అడ్వెంచరస్ ఫిల్మ్ 'మిరాయ్' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి క్రేజ్ క్రియేట్ చేసిందో మనందరికీ తెలిసిందే. ఈ సినిమా ఇచ్చిన భారీ బూస్ట్‌తో ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా అప్పుడే పార్ట్-2 పనులను కూడా మొదలుపెట్టేసింది. అయితే, ఈ సీక్వెల్‌లో టాలీవుడ్ భల్లాలదేవుడు రానా దగ్గుబాటి ఒక పవర్‌ఫుల్ సర్ప్రైజ్ రోల్‌లో కనిపించబోతున్నారనే న్యూస్ ఇప్పుడు ఫిలిం నగర్లో హాట్ టాపిక్‌గా మారింది.

**రిజల్ట్ రాకుండానే పార్ట్-2 ప్లాన్:**

సాధారణంగా ఒక సినిమా విడుదలైన తర్వాత దాని కలెక్షన్లు, ప్రేక్షకుల స్పందనను బట్టి సీక్వెల్‌పై నిర్ణయం తీసుకుంటారు. కానీ 'మిరాయ్' మేకింగ్ దశలోనే ఇచ్చిన కాన్ఫిడెన్స్‌తో.. స్క్రిప్ట్ వర్క్ పూర్తి కాగానే ప్రొడ్యూసర్స్ వెనకాడకుండా భారీ బడ్జెట్‌తో వెంటనే పార్ట్-2 ని పట్టాలెక్కించారు. ఇక హీరో తేజా సజ్జా, డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేనిల టాలెంట్ పైన, కథ పైన ఉన్న నమ్మకంతోనే మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

**వైజాగ్‌లో సీక్రెట్ 'సైలెంట్ ఆపరేషన్:**

ఈ రోజుల్లో ఏ చిన్న సినిమా షూటింగ్ జరిగినా సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు లీక్ అయిపోవడం కామన్ అయిపోయింది. కానీ 'మిరాయ్ 2' టీమ్ మాత్రం చాలా జాగ్రత్త పడుతోంది. ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వకుండా, ఎంతో సీక్రెట్‌గా వైజాగ్‌లో కొన్ని కీలకమైన సీన్స్ షూట్ చేయడం విశేషం. ఇక సినిమాలోని సర్ప్రైజ్ ఎలిమెంట్స్ ముందే లీక్ అవ్వకుండా ఉండడానికే ఈ సైలెంట్ ఆపరేషన్ నడుపుతున్నారు.

**'మార్వెల్' స్టైల్‌లో టాలీవుడ్ కొత్త అడుగు:**

హాలీవుడ్ మార్వెల్ సినిమాల్లో టైటిల్ కార్డ్స్ పడ్డాక ఎండ్-క్రెడిట్ సీన్స్‌లో సీక్వెల్‌కు సంబంధించిన హింట్స్ ఇవ్వడం చూస్తుంటాం. ఇక టాలీవుడ్‌లో ఈ ట్రెండ్‌ను 'మిరాయ్' టీమ్ చాలా పక్కాగా వాడుకుంది. సినిమా థియేటర్లలో ఎండ్ కార్డ్స్ పడే సమయంలోనే రానా క్యారెక్టర్‌ను గ్లింప్స్ రూపంలో పరిచయం చేసి, అఫీషియల్ అనౌన్స్‌మెంట్ లేకుండానే పార్ట్-2 కి హైప్ తెచ్చిన సరికొత్త స్ట్రాటజీ ఇది.

**రానా ఎంట్రీతో మారిన సినిమా రేంజ్:**

గత కొంతకాలంగా రానా దగ్గుబాటి తెలుగు సినిమాలకు దూరంగా ఉంటూ, కథల ఎంపికలో చాలా సెలెక్టివ్‌గా మారారు. ఆయన సోలో సినిమాలు చేయడం పక్కన పెట్టి, కేవలం క్యారెక్టర్ డ్రివెన్ అండ్ పవర్‌ఫుల్ రోల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక అలాంటి రానా.. 'మిరాయ్' ఎండ్ క్రెడిట్స్‌లో ఇచ్చిన హింట్‌కు కనెక్ట్ అయి, ఇప్పుడు ఈ సీక్వెల్‌లో ఒక క్రేజీ రోల్ చేయడానికి డిస్కషన్స్ జరపడం సినిమా రేంజ్‌ను మార్చేసే అతిపెద్ద కొత్త పాయింట్. రానా లాంటి ఒక వర్సటైల్ యాక్టర్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడం కేవలం కమ్‌బ్యాక్ మాత్రమే కాదు.. సినిమా స్థాయిని పెంచే పెద్ద 'గేమ్ ఛేంజర్' అని చెప్పొచ్చు. ఇక హాలీవుడ్ రేంజ్ స్క్రీన్ ప్లే స్ట్రాటజీలతో, రానా సర్ప్రైజ్ రోల్‌తో రాబోతున్న 'మిరాయ్ 2' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



**ప్రగ్యా నాగ్రా కలలు కనే తెల్లని దుస్తులలో అందాన్ని ప్రసరిస్తుంది**

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com